Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 32 పేజీలు 8 వెల : 5 ఆదివారం 20 జూలై 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

టారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



- ఆగస్టు కల్లా సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధం
- ప్రజలంతా ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి
- నేరచరితులను చెత్తలాగా ఊడ్చేయాలి
- గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీతో విద్యుత్ ఉత్పత్తి
- క్వాంటమ్ వ్యాలీ కేంద్రంగా అమరావతి
- తిరుపతి స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబు

## స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే..

# స్వచ్ఛాంధ్రప్రదేశ్ కావాలి

తిరుపతి:: రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని సీఎం పిలుపునిచ్చారు. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే ముందుగా స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఏపీకి 5 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్వహించిన తిరుపతిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రజా వేదిక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తాను తిరుపతిలో చదువుకుంటూనే ఎమ్మెల్యేగా ఎదిగానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని నిర్మించి.. ఏఐని అభివృద్ధి చేస్తామని అన్నారు. క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుంది. ప్రఖ్యాత విద్యా సంస్థలు తిరుపతిలో ఏర్పాటు- చేశాం. విద్యుత్ ఉత్పత్తి కోసం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తీసుకురాబోతున్నాం. కాలుష్యం లేకుండా గ్రీన్ హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. వాతావరణ సమాచారం ముందుగా తెలిసేలా యాప్ తీసుకొస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ

సర్వీసులు అందిస్తామని వివరించారు. నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల మిగతా 2లో

## ఎమ్మెల్యే భాను ప్రకాశ్ వ్యాఖ్యలు

# దారుణం



మహిళా నేత రోజాపై ఇంత దారుణ వ్యాఖ్యలా

ఎక్స్ వేదికగా మాజీ సిఎం జగన్ చర్యలకు డిమాండ్

అమరావతి:మాజీ మంత్రి రోజాపై టీడీపీ ఎమ్మెల్యే భాను ప్రకాష్ వ్యాఖ్యలపై వైకాపా అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు.. రోజాకు సంఘీభావం తెలుపుతూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఎమ్మెల్యే భానుప్రకాష్ ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.. మాజీ మంత్రి ఆర్‌కె రోజా సెల్వమణిపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమని.. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక, నా సోదరి రెండుసార్లు ఎమ్మెల్యేగానూ, మంత్రిగానూ పని చేసిన ఆర్‌కె రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారు. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు. తమను విమర్శించే మహిళల గొంతు నొక్కడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీలో ఒక తంతుగా మారిన అత్యంత హేయమైన సంస్కృతికి ఇది ఒక నిదర్శనం. వ్యక్తిత్వ హననం ద్వారానే చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నారు. గత ఏడాది కాలంగా అనేక మంది మహిళా నాయకురాళ్లను వారు దారుణంగా వేధించారు, అవమానించారు. తనపై ఒక ఎమ్మెల్యే చేసిన అత్యంత హేయమైన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయడానికి ఆర్‌కె రోజా వెళ్లగా, వాస్తవాలు స్పష్టంగా కళ్లెదుటే కనిపిస్తున్నా పోలీసులు తిరిగి ఆమెపైనే సందేహాలు వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎంత దారుణంగా మారింది. టీడీపీ గుండాలను రక్షించేందుకు వారు ఏ స్థాయిలో తమ బాధ్యత, కర్తవ్యాన్ని మర్చి వ్యవహరిస్తున్నారన్నది చూపుతున్నాయి. నిజానికి ఒక్క రోజా విషయంలోనే కాదు. మాజీ మంత్రి విడదల రజని, కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికతో పాటు-, మా పార్టీకి చెందిన పలువురు నాయకుల కుటుంబ సభ్యుల విషయంలో కూడా చాలా అవమానకర ఘటనలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోయింది.

# ఏపీలో కక్షపూరిత రాజకీయాలు



మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు

రాజకీయ ఒత్తిళ్లతో కేసులు నమోదు

వైసిపి ఎంపి మిథున్ రెడ్డి వెల్లడి

2లో..

## ఆంధ్రప్రదేశ్‌లో అపార అవకాశాలు..

## లోకేశ్ పోస్ట్‌పై ఆనంద్ మహీంద్రా



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అనేక అవకాశాలు ఉన్నాయని ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా అన్నారు. రాష్ట్రంలో సోలార్ ఎనర్జీ, మైక్రో ఇరిగేషన్, టూరిజం విభాగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై తమ బృందాలు ఆంధ్రప్రదేశ్‌తో చర్చలు జరుపుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో శనివారం పోస్ట్ పెట్టారు. మంత్రి నారా లోకేశ్ పెట్టిన పోస్ట్‌కు బదులిస్తూ.. ఆంధ్రప్రదేశ్ ప్రయాణంలో భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మహీంద్రా నుంచి ఫ్యూరియో ట్రక్ తెలుగు అడ్వర్టైజ్‌మెంట్‌ను తన ఎక్స్ వేదికగా ఆనంద్ మహీంద్రా శుక్రవారం పోస్ట్ చేశారు. “ఒక్క నిర్ణయం చాలు.. మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్‌ను సొంతం చేసుకోండి.. జీవితం మార్చుకోండి” అంటూ తెలుగులో ఆ వీడియోకు క్యాప్షన్ పెట్టారు. ఆ వీడియోను చూసిన మంత్రి నారా లోకేశ్.. ప్రకటన హృదయాన్ని హత్తుకునేలా ఉందంటూ ప్రశంసించారు.

మహీంద్రా వాహనాలకు అతిపెద్ద మార్కెట్ అయిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూడా ఇది నచ్చుతుందని పేర్కొన్నారు. పెట్టుబడులకు అన్ని అవకాశాలున్న ఏపీలో మహీంద్రా తయారీ కేంద్రాన్ని నెలకొల్పే అంశాన్ని పరిశీలించాలని ఈ సందర్భంగా కోరారు. దీనికి ఆనంద్ మహీంద్రా ఈ విధంగా బదులిచ్చారు. ‘మన ప్రయాణం ఇప్పుడే ప్రారంభమైంది. ముందు ఏమవుతుందో చూద్దాం’ అంటూ తెలుగులోనే పోస్ట్ పెట్టడం విశేషం.

# పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు



ఇదికాంగ్రెస్ విధానాలకు పూర్తిగా వ్యతిరేకం

రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా రాజగోపాల్ అభ్యంతరం

2లో..



2లో..

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై

# దుమారం

పైలట్ ఆత్మహత్యే కారణమంటూ అమెరికన్ మీడియా కథనాలు

మండిపడుతూ లీగల్ నోటీసులు పంపిన పైలట్ సంఘాలు



2లో..

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

రోడ్లన్నీ జలమయంతో వాహనాదారుల ఇక్కట్లు

నైరుతి ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదురోజులపాటు- మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఐదు రోజులు ఎల్లో అలర్ట్, మూడో రోజు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, ములుగు, భద్రాద్రి, జయశంకర్, జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు.

# హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా



హైదరాబాద్: హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా

మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తామని ఈటల తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారిని కడుపులో పెట్టుకుని కాపాడు కుంటానని అన్నారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. హుజూరాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్టేట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఎంపీ ఈటెల రాజేందర్ గుర్తుచేశారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. వీరుడు ఎక్కడ భయపడడు. హుజురాబాద్ గడ్డ మీద తన ప్రతి అనుచరుడు ఉంటారని వెల్లడించారు. తన సర్పంచులు, ఎంపీటీసీలు, తన వార్డ్ మెంబర్లు కూడా ఉంటారని తెలిపారు. దేశ ప్రధాని వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని చెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్
కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.

# పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు

హైదరాబాద్: పదేళ్లూ నేనే సిఎం అని రేవంత్ రెడ్డి అనడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇలా అనడం కాంగ్రెస్‌లో లేదని ఆయన శనివారం ట్వీట్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... 2034 వరకు ఈ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటాడని, పాలమూరు గడ్డ నుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తాడని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ
రేవంత్ వ్యాఖ్యలను తప్పు పట్టారు. రాబోయే పదేళ్లు
నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించు కోవడం కాంగ్రెస్ పార్టీ
విధానాలకు వ్యతిరేకం అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరుని అంటూ కామెంట్ రాశారు.

# హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణ స్వీకారం



హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్
హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

# స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే.. స్వచ్ఛాంధ్రప్రదేశ్ కావాలి



ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయ లేదు. ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, ముఠా కలహాలు, మతకలహాలు నివారించాం. నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజే నాపై అసత్య ప్రచారం చేశారు. వైకాపా పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా అని చంద్రబాబు ప్రశ్నించారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు- చేసిన స్టాల్స్ పరిశీలించారు. ప్లాస్టిక్ ఎక్కువగా వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎంతో ప్రమాదకరమని చంద్రబాబు చెప్పారు. 120 మైక్రాన్ ఉన్న కవర్లను పూర్తిగా నిలిపేద్దామన్నారు. క్లాత్ బ్యాగ్ వెండింగ్ యంత్రాలను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పిన సీఎం.. ప్రపంచంలో ఏ వస్తువు నిరుపయోగం కాదని.. నిరుపయోగంగా ఉన్న వస్తువు నుంచి సంపద సృష్టించవచ్చని తెలిపారు. ప్రగతి పథంలో ముందుకెళ్తున్న మన రాష్ట్రానికి ఇప్పుడు నేర, హత్యా రాజకీయాలు చేసేవాళ్లు అవసరమా? అని సీఎం ప్రశ్నించారు. ఏపీలో పేరుకుపోయిన చెత్తను అక్టోబర్‌లోగా శుభ్రం చేస్తామన్న చంద్రబాబు.. ఏపీ స్వర్ణాంధప్రదేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ బాగుండా లంటే అందరూ స్వచ్ఛత పాటించాలని, ఆగస్టు నెలలోగా సచివాలయంలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధమని చంద్రబాబు తెలిపారు. డిసెంబర్‌లోగా ప్రభుత్వ ఆఫీసుల్లోనూ ప్లాస్టిక్ నిషేధం జరుగుతుందని చెప్పారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మించి.. ఆఐని అభివృద్ధి చేస్తామని, క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు ఐటీ-కి ప్రాధాన్యం.. ఇప్పుడు క్వాంటమ్
వ్యాలీకి ప్రాధాన్యం ఉందని చంద్రబాబు అన్నారు. జీవితంలో ఎప్పుడూ హత్యా రాజకీయాలు లేవు. నక్సలిజం, ఫ్యాక్షన్, మతకలహాలపై పోరాడాను. నక్సలైట్లు- నన్ను చంపాలని చూస్తే వేంకటేశ్వరస్వామి కాపాడారు. గత ఐదేళ్లు ప్రజలకు స్వేచ్ఛ లేదు. హత్యా రాజకీయాలు చేయాలని చూస్తే ఎవరినీ వదిలిపెట్టను. నేరస్థుల గుండెల్లో నిద్రపోతా. వైసీపీ నేతలు వివేకా హత్యను గుండెపోటుగా చిత్రీకరించారు. నారాసుర రక్తచరిత్ర అని నాపై వివేకా హత్య నింద వేశారు. మామిడి రైతులకు టన్నుకు రూ.12వేలు ఇచ్చి ఆదుకుంటే, రోడ్డుపై మామిడి కాయలు పారబోసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల రాజకీయం చేశారని దుయ్యబట్టారు.

## 2026 నాటికి కాజీపేటలో
# రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

హనుమకొండ: ఖాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. కాజీపేటలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నాయని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం
కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం



హైదరాబాద్: హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. జవహర్‌నగర్‌లో రోడ్లపై భారీగా వరద ప్రవహిస్తోంది. శ్రీవేంకటేశ్వర కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో మరోసారి కుండపోతగా వర్షం కురిసింది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మల్కాజ్‌గిరి, మౌలాలి, బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్‌బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే -టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో
ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన
భారీవర్షం కురిసే అవకాశముందని ఏఐఃఈ పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురా కూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040-29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

న్యూఢిల్లీ: అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్‌నే కారణమంటూ అంతర్జాతీయ మీడియా ఊదరగొట్టింది. పైలట్ ఆత్మహత్య చేసుకోవడం వల్లే ఎయిరిండియా బోయింగ్ విమానం కూలిపోయిందంటూ వార్తలు వండి వార్చాయి. అయితే ఈ కథనాలను మొట్టమొదటి నుంచి పైలట్ సంఘాలు ఖండిస్తూనే ఉన్నాయి. తుది రిపోర్ట్ రాక ముందే ఎలా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తారంటూ యూనియన్లు మండిపడ్డాయి. తాజాగా ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు పైలట్ సంఘాలు లీగల్ నోటీసులు పంపించాయి. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. పాశ్చాత్య మీడియాతో ప్రాథమిక నివేదికను తప్పుగా అర్థం చేసుకుందని పైలట్ సంఘాలు ధ్వజమెత్తాయి. ఇదిలా ఉంటే మీడియా కథనాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఎన్‌టీఎస్‌బీ కూడా తీవ్రంగా ఖండించింది. ఊహాజనిత కథనాలు ప్రసారం చేస్తున్నారంటూ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో పైలట్ సంఘాలు మండిపడుతున్నాయి. అంతర్జాతీయ మీడియా క్షమాపణ చెప్పాలని యూనియన్లు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు లీగల్ నోటీసు జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో.. పైలట్‌ల్లో ఒకరు మరొకరిని ఎందుకు కట్-ఆఫ్ చేశావని అడుగుతున్నట్లు వినబడింది. మరొక పైలట్ తాను అలా చేయలేదని ప్రతిస్పందించాడు అని ప్రాథమిక నివేదిక తెలిపింది. అయితే విమానంలో 11ఆ దగ్గర కూర్చున్న ప్రయాణీకుడు విశ్వాష్‌కుమార్ రమేష్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడు దర్యాప్తు అధికారులతో మాట్లాడుతూ.. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పెద్ద శబ్దం రావడంతో ఆగిపోయిందని చెప్పాడు. ఆకుపచ్చ, తెలుపు లైట్లు- మిణుకుమిణుకుమంటున్నాయని పేర్కొన్నాడు. క్రాష్ కాకుండా చూసేందుకు పైలట్లు- తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు-గా రమేష్ తెలిపాడు. కానీ అంతలోనే కూలిపోయిందని చెప్పాడు. ఇక విమానం కూలిపోక ముందు కేవలం 625 అడుగుల ఎత్తులోనే ఉంది. అదే 3,600-4,900 అడుగుల ఎత్తులో ఉంటే మాత్రం విమానం
ప్రమాదానికి గురి
కాకుండా నియంత్రించొచ్చు. అందువల్లే పైలట్లకు సాధ్యం కాలేదు. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు.హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

# ఏపీలో కక్షపూరిత రాజకీయాలు

న్యూఢిల్లీ: ఏపీలో మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు.. రాజకీయ ఒత్తిడితోనే తనపై కేసు పెట్టారని వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి తెలిపారు. మద్యం కేసులో తన పాత్రపై ఆధారాలు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీలో ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్‌గా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇదే సమయంలో సిట్ విచారణకు తాను హాజరు అవుతున్నట్టు మిథున్ రెడ్డి చెప్పారు. ఈ క్రమంలోనే మిథున్ రెడ్డి ఢిల్లీ నుంచి విజయవాడకు బయలు దేరేముందు మీడియాతో మాట్లాడారు. ఏపీలో కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని, మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు. ఈ కేసులో ఎలాంటి సీజర్లు లేవు, సాక్ష్యాలు లేవని అందుకే కేసులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. భయపడే వ్యక్తిని అయితే రాజకీయాల్లోనే ఉండను. వీటన్నిటిని ధైర్యంగా ఎదుర్కొంటాను. ఈ కేసుల నుంచి బయటపడతాను. నా పాత్రపై ఆధారాలు ఉంటే చూపించండి. నా ఫోన్లు మీకు ఇస్తా.. దర్యాప్తునకు సహకరిస్తాను. సిట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. రాజకీయ ఒత్తిడితోనే నాపై కేసు పెట్టారు. ముందుగానే ఒక వ్యక్తిని జైల్లో వేయాలని నిర్ణయించుకుని.. ఆ తర్వాత దాని చుట్టూ కథ అల్లుతున్నారని మండుపడ్డారు. తమకు అనుకూలంగా ఉన్న వారిని నయానో.. భయానో ఒప్పించి స్టేట్‌మెంట్లు తీసుకుంటున్నారు. నోటి మాటలతో ప్రకటనలు ఇప్పించి కేసు నడుపుతున్నారు. ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్ గా కేసులు పెడుతున్నారు. మద్యం కేసు వారి టార్గెట్ కాదు. తమకు నచ్చని వారిని వేధించేందుకు రకరకాల కథలు అల్లుతున్నారు.. ఇదేమి కొత్తది కాదు. 2014-19 లోను నాపై తప్పుడు కేసులు పెట్టారు. నేనేదో దాడి చేశానని నాడు టీడీపీ హయాంలో కేసు పెట్టారు. నేను తప్పు చేయలేదని ఎంత చెప్పినా వినకుండా జైల్లో పెట్టారు. అప్పుడు తప్పుడు సాక్షాలు చెప్పిన వారంతా.. మళ్లీ కోర్టుకు వచ్చి అదంతా తప్పు అని చెప్పారు. దాంతో కోర్టు ఆ కేసును కొట్టివేసింది. మళ్లీ అదే తరహాలో ఇప్పుడు అరెస్టు చేస్తున్నారు. వీటన్నిటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఎవరినైనా అరెస్టు చేయాలనుకుంటే ముందుగా ఎల్లో మీడియాలో.. మాస్టర్ మైండ్ అని కట్టుకథలు అల్లుతున్నారు. గతంలో ఇతరులను మాస్టర్ మైండ్ అన్నారు.. ఇప్పుడు నన్ను మాస్టర్ మైండ్ అంటున్నారు.. రేపు ఇంకొకరిని పట్టుకొచ్చి అతన్ని మాస్టర్ మైండ్ అంటారు. ఏదోరకంగా మాపై బురద జల్లాలని చూస్తున్నారు. కొద్దిమంది అధికారులను తీసుకొచ్చి భయపెట్టి.. ఒప్పుకోకపోతే జైల్లో పెడతామని ప్రకటనలు తీసుకుంటున్నారు. మేము ఎక్కడ కలిశామో ఆధారాలు చూపండి. నోటి మాటతో కేసు పెడతారా?రేపు రాబోయే రోజుల్లో ఇదే అధికారులను బెదిరించి చెప్పించారని కోర్టులో చెబుతారు.. కేసు కొట్టివేస్తారు. గతంలో కూడా ఇలాగే నాపై తప్పుడు కేసు పెడితే కోర్టు కొట్టేసింది. ఈ కేసులో రేపు జరగబోయేది కూడా ఇదేనన్నారు. మద్యం కేసులో మొదట్లో 50వేల కోట్లు అన్నారు.

ఉత్తేజిత దినపత్రిక


## గోనెగండ్ల లో భారీ కార్యకర్తలుతో బాబు మేనిఫెస్టో రీ కాలింగ్ మండల

# విస్తృత సాయి సమావేశం







**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

గోనెగండ్ల జులై 19 శనివారము చంద్రబాబు పరిపాలనకు జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు తేడా ప్రజలకు వివరించాలి కూటమి ప్రభుత్వాన్ని నిలదీసేలా ప్రజలకు అవగాహన కల్పించాలి ప్రతి కార్యకర్త గడపగడపకు తిరిగి వైసీపీని బలోపేతం చేయాలి.గ్రామ గ్రామంలో వైసీపీ కార్యకర్తలను కాపాడుతూ వాళ్ళ సమస్యలు తెలుసుకుంటూ ఐక్యంగా ఉండి లోకల్ బాడీ ఎలక్షన్ లో భారీ మెజారిటీతో గెలుపొంది వచ్చే 2029 ఎన్నికలలో మంచి మనసున్న శ్రీ మతి బుట్టా రేణుక గారిని ఎమ్మెల్యే గా భారీ మెజారిటీతో గెలిపించాలని.బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ గారి ఆధ్వర్యంలో రైతులకు మేలు చేసే దిశలో ముందుంటాడని.రాష్ట్ర యువజన విభాగము ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ కూడా నియోజవర్గంలో యువతకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చేస్తాడనిఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలంలో ఎమ్మిగనూరు నియోజవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి బుట్టా రేణుక గారి, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారి ఆదేశాల మేరకు గోనెగండ్ల మండలం కన్వీనర్ వేముగోడు కె వి కృష్ణారెడ్డి గారి ఆధ్వర్యంలో గోనెగండ్ల మండల కేంద్రంలో బాషా ఫంక్షన్ హాల్ లో మండల విస్తృత సాయి బాబు షూరిటీ మోసం గ్యారంటీ బాబు మేనిఫెస్టో రీ కాలింగ్ కార్యక్రమాన్ని భారీ కార్యకర్తలు నడుమ ఘనంగా నిర్వహించారు.శ్రీమతి బుట్టా రేణుక మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసే పరిపాలనకు గతంలో వైసీపీ పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన పరిపాలనకు తేడా ప్రజలకు వివరించాలని, ఎన్నికల ముందు అధికారం కోసం చంద్రబాబు అనేక హామీలు ఇచ్చారు, కాని ఇప్పుడు ఏడాది గడిచినా వాటిని అమలు చేయలేదన్నారు. దీంతో ఆయనను నమ్మి ఓట్లేసిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తొలి నుంచి చంద్రబాబు చెప్పింది చెయ్యడని అయితే ప్రజలను మాయమాటలతో మోసం చేయడంలో మోసకారి చంద్రబాబు దిట్ట అని ఈ విషయాలన్నీ ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు.అలాగే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టాలని అని వైఎస్సార్సీపీ ర్సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం ఉద్దేశం ఇదేనని చెప్పారు.ప్రజలకు ఇచ్చిన బ్రోచర్లోని క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే చంద్రబాబు మోసాలు తేటతెల్లమవుతాయని చెప్పారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా ప్రజలకు ప్రతి కార్యకర్త అవగాహన కల్పించి వైసీపీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు గడపగడపకు తిరిగి వైసిపి బలోపేతం చేసి రానన్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు.రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో గురించి క్లుప్తంగా వివరించి ప్రతి గడపకు చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను వివరించాలని ప్రతి గ్రామాలలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అల్వాల ప్రమోద్ రెడ్డి,కాశి విశ్వనాథ రెడ్డి,జిల్లా నాయకులు టి.నాగేష్ నాయుడు, టి కె బందే నవాజ్,బి.దొర బాబు నాయుడు, నియోజవర్గ స్థాయి నాయకులు టీ మురళి నాయుడు,నజీర్ అహ్మద్,జె.మల్లికార్జున్ రెడ్డి,గంజిహళ్లి బందే నవాజ్, పద్మనాభం,శివరాముడు,

బైలుప్పుల శివ

భూషణ్ రెడ్డి, అగ్రహారం నాగిరెడ్డి, మండల స్థాయి నాయకులు భాస్కర్ రెడ్డి, మన్సూరు, లోకనాథ్ రెడ్డి,అలవాల వెంకటరామిరెడ్డి,కో ఆప్షన్ నెంబర్ రాఫుఫ్,ఉస్మాను పుటపాశం గంగాధర్, కైరవాడి మోహన్ రెడ్డి, కైరవాడి శ్రీనివాసులు,లింగన్న, సుందర్ రాజు, గంజిహళ్లి రాముడు అగ్రహారం రంగారెడ్డి, మండల ఉపాధ్యక్షులు పేట అల్లా ప్రకాష్,చికెన్ రాజా,సర్పంచులు,ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# కారంచేడు స్ఫూర్తితో...

## ప్రతిఘటన ఉద్యమాలు చేయాలి



జిల్లా అధ్యక్షులు: యస్. దేవ సహాయం పిలుపు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జులై 19 శనివారము కారంచేడు నెత్తుటి నరమేధం సంఘటన సందర్భంలో దళితులు చేపట్టిన ఐక్య ఉద్యమాల స్ఫూర్తితో దళిత గిరిజనులు ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధి కామ్రేడ్ పి.ప్రసాద్, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు యస్.దేవసహాయం లు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలో కుర్నే కమ్యూనిటీ హాల్ నందు సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో... ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యస్.రాజు అధ్యక్షతన "కారంచేడు నెత్తుటి నరమేధానికి 40 ఏళ్లు" అనే అంశంపై జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సులో వక్తలు మాట్లాడుతూ....1985 జూలై 17న కారంచేడు గ్రామ దళితులపై కమ్మ భూస్వామి వర్గం అధికార మదంతో సాగించిన నెత్తుటి మడుగులో నరమేధంలో ఆరుగురు దళితులు అసువులు బాశా రని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి నరమేదంతో దళిత ఉద్యమాలతో 1989 ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం సాధించుకున్నామన్నారు. కానీ నేడు పాలకులు ఆ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యపడ్డారు. కారంచేడు, చుండూరు దళితులు సాగించిన ప్రతిఘటన పోరాట స్ఫూర్తితో దళిత,బహుజనులు స్వీయ గౌరవ పోరాటాలను దెబ్బతీస్తున్న మనువాద, కార్పొరేట్ ఫాసిజానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి జి. మల్లికార్జున, సురేష్,మణెమ్మ,

వెంకప్ప,IFTU జిల్లా అధ్యక్షులు కే.ప్రసాద్,PDSU జిల్లా కార్యదర్శి మహేంద్ర బాబు, ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి డా.

మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, సిపిఐ నాయకులు పంపన్న గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ చైతన్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి మహదేవ్ మాదిగ, నాయకులు నాగమణి, దళిత రచయితల సంఘం(దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరె కంటి భాస్కర్,KVPS ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు సోగనూరు తిమ్మన్న,బీసీ సంఘం నాయకులు డాక్టర్ గణేష్, బతకన్న, ఎరుకుల హక్కుల పోరాట సమితి నాయకులు వై. శివ సూర్యనారాయణ, బేడ బుడగ జంగం నాయకులు రుద్రాక్షల పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో 13 మంది మృతి చెందిన కుటుంబాలకు ఉపాధి కల్పించాలని గ్రాచువిటీ పెన్షన్ ఇవ్వాలని 21వ తేదీ సమ్మెను జయప్రదం చేయండి సి ఐ టి యు




**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జులై 19 శనివారము మున్సిపాలిటీ పరిధిలో 13 మంది పారిశుద్ధ కార్మికులు మృతి చెందారు ప్రభుత్వాలు మారిన వీరి కుటుంబాలకు ఉపాధి చూపించడం లేదని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే ఇస్మాయిల్ బి మునీంద్ర కే కాజా సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు తెలిపారు ఈరోజు ఉదయం గేటు మీటింగ్లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుద్ధ కార్మికులను కాలు కడుగుతూ సన్మానాలు చేస్తూ మోసం చేస్తున్నారని ఆరోపించారు రాష్ట్రంలో ఎనలేని సేవలు చేస్తున్నారని పొగడ్తలు తప్ప శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వడం లేదని వీరికి నేటికీ గ్రాచ్యూటీ పెన్షన్ వారసత్వ హక్కు మెడికల్ సెలవులు ఈ సౌకర్యాలను కల్పించడంలో గత ప్రభుత్వము మోసం చేసిందని టిడిపి కూటమి ప్రభుత్వం పారిశుద్ధ కార్మికులను రెగ్యులర్ చేస్తాం మృతి చెందిన కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తాం సమ్మె శిబిరంలో ఇచ్చిన హామీలు నేటికీ సంవత్సరం

దాటిన కూటమి ప్రభుత్వం పారిశుద్ధ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని వినతి పత్రాలు ఇచ్చిన బుట్ట తాకలు చేశారని తెలిపారు కాబట్టి ఆరు సంవత్సరములు నుండి రోడ్డుపడ్డ మృతి చెందిన కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశారు రాష్ట్రవ్యాప్త పారిశుద్ధ కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకై 21న సమ్మెను జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కాజా గోరు భాష ఆనందు వెంకట్ రాముడు ఆరిఫ్ మల్లికార్జున పిలుపునిచ్చారు

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ

### ఈనెల 25 తేదీన ధర్నా చౌక్ లో మహాధర్నను జయప్రదం చేయండి

### రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని



**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జులై 19**

రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూలై 25 న విజయవాడలో ధర్నా చౌక్ జరగబోయే మహాధర్నా జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్యూ రాష్ట్ర నాయకులు నవీన్ కుమార్,జిల్లా కార్యదర్శి పి.మర్రిస్వామి తెలిపారు. నందికొట్కూరు పట్టణంలోని స్థానిక విజ్ఞాన్ కళాశాలలో 25వ తేదీన మహాధర్నా కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిందని, కానీ విద్యా రంగ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. రాష్ట్రంలో పాఠశాల విలీన ప్రక్రియ వలన వేలాది పాఠశాలలు మూతపడుతున్నాయని తెలియజేశారు

విద్యారంగాన్ని కూటమి

ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని.విద్యారంగంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థల్లో వివిధ రకాల పేర్లతో జరుగుతున్న ఫీజుల దోపిడీ అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు డిమాండ్ చేశారు.కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల వారు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అనేక రకాల పేర్లతో విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు, యూనిఫారం,స్పెషల్ ఫీజు పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు.విద్యార్థులకు రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, అదనపు బకాయి పడిపోయింది అని తెలియజేశారు. జీవో 77 వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కేజీ నుంచి పీజీ వరకు విద్యకు దూరము అవుతున్నారని తెలియజేశారు.2024-25లో తల్లికి వందనం పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు . నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు తక్షణమే అమలు చేయాలి డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్,కుక్, కమాటి, వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలని వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెరగకపోవడం వంటి సమస్యల పరిష్కారానికి జూలై 25న విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో %ూణఖాఖ% డివిజన్ అధ్యక్షులు జేబీవుల్ల.డివిజన్ సహాయ కార్యదర్శులు అరవింద్ గౌడ్,అబ్రార్, గంగాధర్.డివిజన్ కమిటీ సభ్యులు మహేంద్ర సంతోష్ మస్తాన్ రాజు కాజా తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహార ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దుకై 21న సిడిపిఓ ఆఫీస్ ముందు ధర్నాలు జయప్రదం చేయండి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జులై 19 శనివారము రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు పోషణ్ ట్రాకర్ యాప్ బాల సంజీవిని యాపు ఓటిపి వల్ల గర్భవతులకు బాలింతలకు పిల్లలకు పౌష్టిక ఆహార పంపిణీ కి నష్టం జరిగే ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఎమ్మిగనూరు ప్రాజెక్టు అధ్యక్షులు కార్యదర్శి బి గోవర్ధనమ్మ కే శైలజ సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ కు ఇచ్చిన మొబైల్స్ 90 శాతం పనిచేయని సెల్ఫోన్లు ఇబ్బంది పెడుతున్నాయని దీనివల్ల ఓటిపి వస్తే అంగన్వాడికి వచ్చే సరుకులు గర్భవతులకు బాలింతలకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు కిందిస్థాయి అధికారులు పాటించడం వల్ల వర్కర్స్ పైన ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు ఈ ఈ షరతులతో పౌష్టిక ఆహారం పంపిణీలో కోత పెట్టడం సరైంది కాదన్నారు ఈ కేవైసీ ఫోటోలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ వర్కర్స్ సెల్ఫోన్లు పనిచేయదున నెట్టు సౌకర్యం సరిగా రాకపోవడం వల్ల సాంకేతిక లోపం గా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు కాబట్టి పాత పద్ధతిలో రికార్డులో నమోదు చేసుకొని గర్భవతులకు బాలింతలకు పిల్లలకు పౌష్టిక ఆహారము పంపిణీకి ఆదేశాలు ఇవ్వాలని 21వ తేదీ జరుగు ధర్నాలో అంగన్వాడి వర్కర్స్ అత్యధిక సంఖ్యలో పాల్గొని సిడిపిఓ ఆఫీస్ ముందు ముట్టడికి కదలి రావాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆఫీసు నందు సీనియర్ అధికారి కి డివండ్ల పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు నాయకులు అరుణమ్మ ఎస్ నాగలక్ష్మి నాగేశ్వరమ్మ పాల్గొన్నారు

# ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం మాది..!

- ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జులై 19 :**



కులమత వర్గాలు చూడకుండా ప్రజలం దరికి మేలు చేసే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, అభివృద్ధితోపాటు అర్హులందరికీ సంక్షేమం అందిస్తున్నామని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు.నందికొట్కూరు మండలం బిజినవేముల లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని శనివారం సర్పంచ్ రవియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఏడాది కూటమి పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఎమ్మెల్యే జయసూర్య ప్రజలకు కరపత్రాలు అందచేశారు.

ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానంటూ ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో తొలి అడుగు కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగుతుందన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన, ఏవార్డుకి వెళ్లిన ప్రజలు నవ్వుతూ స్వాగతం పలుకుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నడంతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కల్లుగా పాలన సాగుతుందని ఎమ్మెల్యే అన్నారు. రాబోవు నాలుగేళ్లలో నందికొట్కూరు నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని వాటి అమలు దిశగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. అనంతరం స్వచ్ఛ దివాస్ సందర్భంగా స్వచ్ఛ సేవకులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమం లో నందికొట్కూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సబీహా పర్వీన్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ, తహసీల్దార్ శ్రీనివాసులు, వ్యవసాయ అధికారి షేక్షావలి, వెలుగు ఏపీయం శ్రీనివాసులు, టీడీపీ నాయకులు పలుచాని మహేశ్వర రెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# ముచ్చుమర్రి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పూర్తి ప్రదాత ..!





## రైతు బాంధవుడు మాండ్ర జన్మదిన వేడుకలు.

## మాండ్ర ను సన్మానించిన పోలీస్ సిబ్బంది





**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జులై 19 - :**

రైతు బాంధవుడు, పేదల ఆశాజ్యోతి, ముచ్చుమర్రి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పూర్తి ప్రదాత , సహన శీలి, స్నేహ శీలి నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని అల్లూరులో ఆయన స్వగృహంలో మాండ్ర ఉమాదేవి సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలను ప్రజలు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానుల ఆధ్వర్యంలో తమ అభిమాన నేతకు కేక్ లు కట్ చేసి మాండ్ర దంపతులను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుని దీవెనలతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, చక్కటి ఆరోగ్యంతో చల్లగా ఉండాలని వారు ఆకాంక్షించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, నందికొట్కూరు రూరల్ ,పట్టణ సీఐ లు సుబ్రహ్మణ్యం, ప్రవీణ్ కుమార్ రెడ్డి నంద్యాల సీఐ సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు సీఐ సురేష్ రెడ్డిలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లు, చంద్రశేఖర్ నాయక్, శివరాముడు, సుభద్ర, ఉమారాణి, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ, వ్యవసాయ కమిటీ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, పలుచాని మహేశ్వర రెడ్డి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, గిరిశ్వర్ రెడ్డి, నారపు రెడ్డి, లింగస్వామి గౌడ్, శివరామి రెడ్డి, కౌన్సిలర్లు చిన్నరాజు, జాకీర్ హుసేన్, ఎస్సై లు తిరుపాలు, సురేష్ బాబు, చంద్రశేఖర్, ఓబులేసు, లక్ష్మి నారాయణ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ఏపీ అభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యం.. వార్డు ఇంచార్జి: ముల్లా.కలిముల్లా.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు జులై 19 శనివారము**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరులో %జుఖిఎ% సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సార్ గారి ఆదేశాల మేరకు వార్డ్ ఇంచార్జ్ ముల్లా.కలీముల్లా ఆధ్వర్యంలో 15వ వార్డ్ 158వ బూత్ లో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డ్ లో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ%శీ% ఏడాది పాలనా విజయాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు తదితరులు పాలోగోన్నారు.

# భాష్యం స్కూల్లో అంతర్జాతీయ చెస్ దినోత్సవ వేడుకలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు జులై 19 శనివారము**



పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, సీఈఓ అనీల్ కుమార్ ఆదేశాల మేరకు భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ చెస్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్లో విద్యార్థినీ, విద్యార్థులకు చెస్ పోటీలను నిర్వహించి ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశిస్తూ ప్రిన్సిపాల్ మాచాని కవిత మాట్లాడుతూ అంతర్జాతీయ చదరంగ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 20న జరుపుకుంటారని చెప్పారు. చదరంగం ఆడటం వలన ఏకాగ్రత, చురకైన మెదడు, అద్భుతమైన వ్యూహాలు అంకితభావం , ఎత్తుకు పై ఎత్తు వేయడం తెలిసి ఉండాలన్నారు. చెస్ ఆటలోని మెలకువలను గురించి తెలియజేయడం జరిగింది. అలాగే భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చిన్న పిల్లతో రైన్ దినోత్సవాన్ని జరుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం సత్కార కార్యక్రమం నిర్వహించిన పార్టీ రైతు విభాగం పట్టణ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు జులై 19 శనివారము నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు, పార్టీ సమర్థ నాయకురాలు శ్రీమతి బుట్టా రేణుక గారిని, పార్టీ సీనియర్ నేత, ఆత్మీయ మార్గదర్శకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారిని, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారిని శాలువాలతో సత్కరించడంతో పాటు పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ "పార్టీ నాయకత్వం నాపై చూపిన నమ్మకాన్ని నేను గౌరవంగా భావిస్తున్నాను. నాకిచ్చిన ఈ బాధ్యతను నిర్వర్తించడమే కాకుండా, పార్టీ సిద్ధాంతాలను ప్రజలముందుకు తీసుకెళ్లేలా, ముఖ్యంగా రైతు సముదాయానికి వాణిగా నిలిచేలా నా కృషిని కొనసాగిస్తాను. ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం పార్టీ చేసిన పని ప్రతి ఇంటికీ చేరేలా పనిచేస్తాను" అని పేర్కొన్నారు. "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన తండ్రి దివంగత వైయస్ రాజశేఖర రెడ్డి గారి ఆదర్శాలనే పునర్నిర్మిస్తున్నారు. రైతన్నలు సుఖంగా ఉండాలని కలగనుకున్న ఆ తండ్రి కలలే, ఈయన కార్యాచరణగా

మారాయి. అటువంటి నాయకత్వం పట్ల నేనూ ఒక జెండాదారుడిగా పనిచేయడం గర్వంగా ఉంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్,పట్టణ మహిళ అధ్యక్షురాలు లతరెడ్డి, 27వ వార్డు నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, యువజన కార్యకర్తలు, మహిళా విభాగం సభ్యులు, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా బేతంచెర్ల నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్,ఆధ్వర్యంలో నగర పంచాయతీ కార్యాలయంలో ఆర్డిఓ నరసింహులు,మండల ప్రత్యేక అధికారి బషీరునిషా బేగం,వారిచే విశిష్ట సేవలు అందించిన పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పట్టణ పురవీధుల గుండా ర్యాలీగా కొత్త బస్టాండ్ వరకు వెళ్లి మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పై ప్రతిజ్ఞ చేయించి అనంతరం ఆర్డిఓ,మండల ప్రత్యేక అధికారి,నగర పంచాయతీ కమిషనర్,లు మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ గ్లాసులు,ప్లాస్టిక్ ప్లేట్లు,వాడడం వలన అనారోగ్యాల గురవుతారు. పశువులు కూడా మృతి చెందుతున్నాయని అన్నారు. వాటికి బదులుగా జూట్ బ్యాగులు,రాగి గ్లాసులు,మట్టి కుండలు వాడాలని అన్నారు. అనంతరం పశు వైద్యశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు కంప చెట్లు,తొలగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మారుతి,డాక్టర్ సాగరిక,సూపరిండెంట్ దస్తగిరి బాబు,మెప్మా సూర్యనారాయణ, పశువైద్యశాల డాక్టర్లు,బ్యాంక్ అధికారులు, కౌన్సిలర్సు,సచివాలయాల సిబ్బంది,పొదుపు మహిళలు,ఆశ వర్కర్లు,పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ని నివారిద్దాం.. ఆరోగ్యాలను కాపాడుకుందాం:ఎంపీడీఓ రాణెమ్మ

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జులై 19**




ప్రజలు తమ దైనందిన జీవితాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ఆరోగ్యాలను కాపాడుకోవాలని సి.బెళగల్ ఎంపీడీఓ రాణెమ్మ అన్నారు. శనివారం సి.బెళగల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో సర్పంచ్ పాండురంగన్న ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజలు తమ అవసరాలకు ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నిషేధించినప్పుడే, మన ఆరోగ్యా లను కాపాడుకోవచ్చని తెలిపారు. మండలంలోని హోటల్లో, కిరాణా షాపులు, ఇంట్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ఆమె తెలిపారు. ప్లాస్టిక్ నీటిలో, మరియు భూమిలో కరగకపోవడం వలన భూ ఆవరణం దెబ్బతింటుందని తెలిపారు. అనంతరం ప్లాస్టిక్ వాడకాల వల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించారు. అనంతరం మండల పరిషత్ ఆవరణంలో మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, ఆర్డబ్ల్యుస్ ఏ.ఈ గోనే నాయక్, ఏపీఎం రమేష్, సర్పంచ్ పాండురంగన్న,
పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్.బి.ఐ బ్యాంకు ఉద్యోగి కనకవీడు పవన్ కుమార్ నూతన గృహప్రవేశానికి హాజరైన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుట్టా శివ నీలకంఠ కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు జులై 19 శనివారము పట్టణంలోని హొసన్న మందిర్ దగ్గర ఎస్.బి.ఐ బ్యాంకు ఉద్యోగి కనకవీడు పవన్ కుమార్ నూతన గృహప్రవేశానికి హాజరైన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుట్టా శివ నీలకంఠ లిఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికాభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి



గుంటూరు: ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిదని.. ఐసిఎఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ యవ్వనంగానే ఉందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ అన్నారు. ఈ సంస్థ భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్‌గా ఉందన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసిఎఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన స్ఫూర్తి పేరుతో నిర్వహించిన మెగా సిఎ విద్యార్థుల సమావేశానికి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐసిఎఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇదని.. ఐసిఎఐ ద్వారా 10లక్షలమందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతిఏటా 2లక్షలమంది పరీక్షలు రాస్తున్నారన్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసిఎఐ. వ్యాపారం ఎక్కడ ఉంటే భారత్ అక్కడ ఉంటుందని.. భారత్ ఎక్కడ ఉంటే అక్కడ ఐసిఎఐ ఉంటుందని లోకేష్ అన్నారు. తాను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా సిఎ ప్రాధాన్యత తెలుసన్నారు. సౌత్ ఆసియా లోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ- హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబునాయుడు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఎపి రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పుకోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి కోసం పోటీపడ తామే తప్ప.... రాజకీయ ఘర్షణ మా అభిమతం కాదు. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళు న్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ-, కడపలో స్టీల్ ఎ÷-లాంట్, విశాఖలో ఏ ఎన్ ఎస్ ఆర్, సత్వ జిసిసితో పాటు- ఆర్సెలర్ మిట్టల్
స్టీల్ ప్లాంటు- రాబోతున్నాయి. నేను విజనరీ లీడర్ చంద్రబాబు గారినుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటి, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1 గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి, తెలుగుదేశం పార్టీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి.

# మోడీ ఛరిష్మాతోనే బిజెపికి మహర్దశ

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మాతోనే బిజెపికి ప్రజలు ఓట్లు- వేస్తున్నారని బిజెపి ఎంపి నిశికాంత్ దూబే పేర్కొన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత బిజెపి ముఖ చిత్రం మారిపోయిందని ప్రశంసించారు. వరుసగా మూడు సార్లు లోక్ సభ ఎన్నికలలో, అనేక రాష్ట్రాల్లో మోడీ నేతృత్వంలో బిజెపి పాలన కొనసాగిస్తోందని కొనియాడారు. బిజెపిలో మోడీ లేకుంటే లోక్ సభ ఎన్నికలలో 150 సీట్లు గెలుచుకోవడం కష్టం అని దూబే తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బిజెపి లేని రాష్ట్రాలలో కూడా ఈ రోజు పాలన కొనసాగడానికి కారణం మోడీనేనని మెచ్చుకున్నారు. 75 ఏళ్ల తరువాత బిజెపి నేతలు పదవీ విరమణ చేస్తారనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై నిశికాంత్ స్పందించారు. మోడీ శరీరం సహకరించినంతవరకు, అంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతే.. మోడీ లక్ష్యమని గుర్తు చేశారు. ఆ లక్ష్యం చేరేవరకు మోడీ అవసరం భారత్ కు ఉందన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత పేదల్లో ఎక్కువ మందికి బిజెపిపై నమ్మకం ఏర్పడిందని, తమ పార్టీ నచ్చినవాళ్లు కూడా ఉన్నారని, అందరికీ నచ్చాలని ఏమీ లేదన్నారు. మోడీ లేకపోతే బిజెపి బలంగా ఉండేది కాదని తాను కార్యకర్తగా నమ్ముతున్నానని దూబే కుండబద్దలు కొట్టారు.

ఉత్తేజిత దినపత్రిక




## అన్నవరంలో అర్చకుడు సస్పెండ్

అన్నవరం: ఓ అర్చకుడిని దేవస్థానం అధికారులు సస్పెండ్ చేశారు. కనకదుర్గ ఆలయంలో అర్చకుడిగా విధులు నిర్వహిస్తున్న హరగోపాల్.. అనుమతి లేకుండా అక్రమంగా నెయ్యి డబ్బాలు తరలిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. కొంతమంది ఫోటో తీసి ఈ విషయమై దేవస్థానం అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై దర్యాప్తు జరిపిన ఆలయ అధికారులు.. నిజమని తేలటంతో అర్చకుడిని విధుల నుంచి తొలగించారు.

ఓ ఫోటో కారణంగా అన్నవరం దేవస్థానం లో ఓ అర్చకుడి ఉద్యోగం ఊడింది. అన్నవరం దేవస్థానంలోని కనకదుర్గ ఆలయంలో హరగోపాల్ అనే వ్యక్తి అర్చకుడిగా పనిచేస్తున్నారు. అయితే హరగోపాల్ ఆలయంలోని నెయ్యి డబ్బాలను అనుమతి లేకుండా తరలించే ప్రయత్నం చేశారని ఆరోపణలు వచ్చాయి. పూజకు వాడే నెయ్యిని అన్నవరం దేవస్థానం స్టోర్స్ నుంచి హరగోపాల్ అనుమతి లేకుండా తీసుకుని.. కొండ కింద ఉన్న తొలిపావంచాల వద్దకు తెచ్చారని.. మూడు డబ్బాల నెయ్యిని కారులో ఎక్కించి తరలించే ప్రయత్నం చేశారనే ఆరోపణలు వచ్చాయి. కారులో ఎక్కిస్తున్న సమయంలో కొంతమంది ఫోటో తీసి.. హరగోపాల్ వ్యవహారంపై అన్నవరం దేవస్థానం ఈవోకు ఫిర్యాదు చేశారు. దీంతో హరగోపాల్ మీద వచ్చిన ఆరోపణలపై ఈవో విచారణ జరిపించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన అధికారులు.. నిజమేనని నిర్ధారించడంతో హరగోపాల్‌ను ఆలయ అర్చక విధుల నుంచి సస్పెండ్ ఈవో వి. సుబ్బారావు ఆదేశాలిచ్చారు.

తిరుమల తరహాలో అన్నవరంలో రిజిస్ట్రేషన్

మరోవైపు తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే అన్నవరం సత్యదేవుని ఆలయంలోనూ రిజిస్ట్రేషన్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. అన్నవరం సత్యదేవుని ఆలయంలో వివిధ సేవలు చేసేందుకు ఆసక్తి చూపించే వారి కోసం రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రధానాలయంతో పాటుగా అన్నదానం, భక్తులకు మంచినీటి పంపిణీ వంటి సేవలు చేసేందుకు ఆసక్తి కలిగినవారు https://www.annavaramdevasthanam.com వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని ఆలయ అధికారులు సూచించారు. పూర్తి వివరాల కోసం పీఆర్వో కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రసాద్ పథకం కింద అన్నవరం దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రసాద్ పథకం కింద దేవాలయానికి రూ.25.32 కోట్లు మంజూరయ్యాయి. త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకోవటంతో ఇటీవల గతేడాది ఆఖర్లో ఈ నిధులు విడుదల అయ్యాయి. అయితే వివిధ సాంకేతిక కారణాలతో టెండర్ల ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. ప్రసాద్ పథకం కింద అందే నిధులతో అన్నవరం కొండపై నూతన అన్నదాన భవనం నిర్మించనున్నారు. అలాగే క్యూ కాంప్లెక్స్ అభివృద్ధి చేయనున్నారు. వీటితో పాటుగా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులు ఆలోచన చేస్తున్నారు.

## ఎంపీకి సుప్రీం కోర్టులోనూ షాక్..




ఆంధ్రప్రదేశ్: సరెండర్‌కు కూడా సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య అని మిథున్ రెడ్డి వాదించినప్పటికీ కోర్టు మాత్రం బెయిల్ ఇవ్వడానికి ఒప్పుకోలేదు. ఈ కేసు ఎటువైపు దారి తీస్తుం దో వేచి చూడాలి.

సుప్రీం కోర్టులో వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి చుక్కెదురైంది. ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంగా మారిన మద్యం స్కామ్ కేసులో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. అలాగే సరెండర్‌కు సమయ మిచ్చేందుకు కూడా నో చెప్పింది. మద్యం కుంభకోణం కేసులో ముందస్తు బెయిల్ కోసం మిథున్‌రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. ఆ పిటిషన్‌పై ఇవాళ జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మహదేవన్ ధర్మాసనం విచారణ చేసింది.. పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. కోర్టుల్లో బెయిల్ పిటిషన్లు కొట్టేయడంతో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ తప్పదా అంటూ చర్చ జరుగుతోంది.

అంతకముందు ఎంపీ మిథున్ రెడ్డి తరపున సీనియర్ లాయర్ అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. మిథున్ రెడ్డి దర్యాప్తుకు సహకరిస్తున్నారని.. ఇప్పటికే ఒకసారి సిట్ దర్యాప్తుకు హాజరయ్యారని కోర్టుకు తెలిపారు. పిటీషనర్ ఎక్కడికి పారిపోవడం లేదని.. మిథున్ రెడ్డి ఎంపీ అన్న సంగతి గుర్తు చేశారు. వచ్చే వారంలో పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయని.. మద్యం కేసులో త్వరలోనే చార్జిషీట్ దాఖలు చేస్తామని సిట్ వెల్లడించిందన్నారు. పీఎల్ఆర్ కంపెనీలో మిథున్ రెడ్డి డైరెక్టర్ కాదని.. ఇది రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని వాదనలు వినిపించారు. ఈ వాదనలు విన్న సుప్రీం కోర్టు ధర్మాసనం ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేసింది. ఇటీవల మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.. ఆ పిటిషన్‌ను కూడా కోర్టు కొట్టేసింది.

మరోవైపు మద్యం కుంభకోణం కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు వారెంట్ కోరినట్లు తెలుస్తోంది. ఈ మేరకు సిట్ అధకారులు విజయవాడ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారని సమాచారం. అయితే మిథున్ రెడ్డి ఎవరికీ అందుబాటులో లేరని చెబుతున్నారు. అంతేకాదు మిథున్ రెడ్డిపై సిట్ అధికారులు రెండు రోజుల క్రితం లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. మిథున్ విదేశాలకు పారిపోకుం డా ఈ ఎల్వోసీ ఇచ్చారు. అలాగే సిట్ మిథున్ ఆచూకీ కనిపెట్టే పనిలో ఉన్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది.

# 22వేలతో రూ. లక్షల్లో సంపాదించొచ్చని చెప్పారా?..



ఆంధ్రప్రదేశ్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరుతో ఓ ఫేక్ వీడియో వైరల్ అవుతోంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చంటూ డీప్‌ఫేక్ టెక్నాలజీతో సృష్టించిన ఈ వీడియోను నమ్మొద్దని మంత్రి నారా లోకేష్ సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరుతోనూ ఇలాంటి వీడియో వైరల్ అవుతోంది. ఇటువంటి మోసపూరిత వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఫ్యాక్ట్ చెక్ టీమ్ హెచ్చరించింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేరుతో ఓ వీడియో వైరల్ అవుతోంది. కేవలం రూ.22వేలు పెట్టుబడి పెడితే భారీగా డబ్బులు సంపాదించొచ్చంటూ ఓ మీడియా జర్నలిస్ట్‌తో కలిసి చెప్పినట్లుగా వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చంటూ వైరల్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాంటి వాటిని ప్రమోట్ చేయడం ఏంటని కొందరు నెటిజన్లు కూడా పొరబడ్డారు. అయితే ఈ వీడియో ఫేక్ అని తేలింది.. డీప్‌ఫేక్ సాయంతో ఒరిజినల్ వీడియోను మార్చేసి వారికి అనుకూలంగా వీడియోను ఎడిట్ చేసినట్లు తేలింది. ఈ అంశంపై మంత్రి నారా లోకేష్ కూడా స్పందించారు. సైబర్ కేటుగాళ్లు ఇలా మోసం చేస్తున్నారని.. నమ్మొద్దని సూచించారు.

'ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఉన్న ఒక ఫేక్ వీడియో చూసి అందరూ షాక్ అయ్యారు. టెక్నాలజీతో ఈ వీడియోను సృష్టించారు. ఇది ఒక మోసం.. కానీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. పెట్టుబడులపై భారీ లాభాలు వస్తాయని ఆశ చూపిస్తున్నారు. ఇది మోసమని గుర్తుంచుకోండి. ఇలాంటి మోసాలకు ఎవరూ బలి కావద్దు. డీప్‌ఫేక్ టెక్నాలజీని వాడుకుని ప్రజలను మోసం చేసే వారిని ప్రభుత్వం వదిలిపెట్టదు. ఇలాంటి సైబర్ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటాం. అలాంటి స్కామ్స్‌లో చిక్కుకోవద్దు. జాగ్రత్తగా ఉండండి. వెంటనే రిపోర్ట్ చేయండి. అప్రమత్తంగా ఉంటే మోసపోకుండా ఉండవచ్చు' అంటూ మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు. ఈ ఫేక్ వీడియోపై ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది. 'ఇదొక ఫేక్ వీడియో. కొందరు నేరగాళ్లు మోసపూరితంగా టెక్నాలజీని దుర్వినియోగం చేస్తూ చేసిన వీడియో ఇది. ఇందులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి వీడియోను కూడా సృష్టించారు. ఈ వీడియోను సృష్టించిన వారిపైనా.. ఒకవేళ ఇతరులకు షేర్ చేసిన వారిపైనా కూడా సైబర్ నేర చట్టాల కింద చర్యలు తీసుకోబడతాయి. ఇటువంటి ఫేక్ వీడియోలను నమ్మి మోసపోకండి. ఇటువంటి వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండమని మీ కుటుంబ సభ్యులకు సూచించండి' అంటూ ట్వీట్ చేశారు.

ఏపీ ముఖ్యమంత్రి మాత్రమే కాదు.. తెలంగాణ ముఖ్యమంత్రికి కూడా ఈ ఫేక్ వీడియో బాధ తప్పలేదు. అక్కడ కూడా సీఎం రేవంత్ రెడ్డి పేరుతో ఓ వీడియోను వైరల్ చేస్తున్నారు. అక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.21వేలతో పెట్టుబడి పెడితే ఏకంగా రూ. రెండు లక్షలు సంపాదించొచ్చు అంటూ సీఎం పేరుతో ప్రచారం జరుగుతోంది. దీనిపై తెలంగాణ ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించి క్లారిటీ ఇచ్చింది. ఇది డీప్‌ఫేక్ వీడియో అని స్పష్టత ఇచ్చారు. ఈ తప్పుడు ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని సూచించారు. మొత్తం మీద తెలుగు రాష్ట్రాల సీఎంల పేరుతో ఓ వీడియోను క్రియేట్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారు.



## టీడీపీకి రాజీనామా చేసిన అశోక్‌గజపతిరాజు..

అశోక్‌గజపతిరాజు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. గోవా గవర్నర్‌గా ఆయన నియమితులైనందున ఈ నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు, పల్లా శ్రీనివాసరావులకు ఆయన రాజీనామా లేఖను పంపారు. పదవీ బాధ్యతలు స్వీకరించడానికి ముందు సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్న అశోక్ గజపతిరాజు, టీడీపీ కార్యకర్తగా తనకు సేవ చేసే అవకాశం ఇచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రాజీనామా అనంతరం ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తెలుగుదేశం పార్టీకి మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతి రాజు రాజీనామా చేశారు. శాశ్వత సభ్యత్వానికి, పార్టీ పొలిట్ బ్యూరో పదవికి రాజీనామా చేస్తున్నట్లు లేఖను పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావుకు పంపారు. అశోక్ గజపతిరాజును కేంద్రం గోవా గవర్నర్‌గా నియమించిన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలో ఆయన టీడీపీకి రాజీనామా చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవీ బాధ్యతలు స్వీకరించబోయే వ్యక్తులు రాజకీయ పార్టీల్లో కొనసాగరు.. అందుకే అశోక్ గజపతి టీడీపీకి రాజీనామా చేశారు. ఆయన త్వరలోనే గోవా గవర్నర్‌గా పదవీ బాధ్యతల్ని స్వీకరించనున్నారు.

గోవా గవర్నర్‌గా నియమితులైన తర్వాత తొలిసారి సింహాద్రి అప్పన్న స్వామిని అశోక్ గజపతిరాజు దర్శించుకున్నారు. టీడీపీకి రాజీనామా చేసిన తర్వాత అశోక్‌గజపతి రాజు ఎమోషనల్ అయ్యారు.. కన్నీళ్లు పెట్టుకున్నారు. రాజకీయాల్లో ఉండకపో వచ్చు.. రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి సేవ చేస్తానన్నారు. తాను సింహాచలం ఆలయం ఛైర్మన్‌గా పనిచేయడం ఆనం దంగా ఉందని.. ఆలయ ధర్మకర్తగా పదవి వస్తుందని రోజు ఊహించలేద న్నారు. చాలామంది ఇక్కడ అహంకా రంగా పనిచేస్తున్నారు.. అది ఎప్పుడూ ఉండకూడదని.. మనిషికి ఎప్పుడూ గర్వం కూడా ఉండకూడదన్నారు.

1978 తొలిసారి ఎమ్మెల్యే గెలిచినప్పుడు స్వామివారిని దర్శించుకుని అసెంబ్లీకి వెళ్లానని గుర్తు చేసుకున్నారు అశోక్ గజపతిరాజు. రాజ్యాంగం బద్ధమైన పదవి రావడంతో తొలిసారిగా స్వామివారిని దర్శించుకున్నట్లు తెలిపారు. తన తల్లిదండ్రులు.. తన తలనీలాలు స్వామి దగ్గర తీయించారని. తమ పూర్వీకులు వందేళ్లుగా స్వామివారికి సేవ చేస్తున్నారని, చేస్తూనే ఉన్నారన్నా రు. రాజ్యాంగబద్ధమైన పదవిని స్వీకరిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. తనకు టీడీపీ కార్యకర్తగా, నేతగా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్రం ఈ నెల 14న ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్, రెండు రాష్ట్రాలకు గవర్నర్లలను నియమించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజుకు, హర్యానా గవర్నర్‌గా పశ్చిమబెంగాల్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ప్రొఫెసర్ అశీం కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా జమ్మూ కశ్మీర్ మాజీ డిప్యూటీ సీఎం కవిందర్ గుప్తను నియమించారు.

# మంత్రి నారా లోకేష్‌తో భేటీ వెనుక..



ఆంధ్రప్రదేశ్: తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ఖమ్మంలో మీడియా సమావేశంలో మాట్లాడిన కేటీఆర్.. తనపై వచ్చిన ఆరోపణలకు ధీటుగా బదులిచ్చారు. రేవంత్‌రెడ్డి చేస్తున్న విమర్శలకు కనీసం గుండు సూదంత ఆధారం చూపలేదని ఎద్దేవా చేశారు. కొద్దిరోజులుగా కాంగ్రెస్ నాయకులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదేపదే ప్రస్తావిస్తున్న ఏపీ మంత్రి నారా లోకేష్‌తో తన రహస్య భేటీ ఆరోపణలపై కేటీఆర్ స్పష్టత ఇచ్చారు. 'నేను ఏపీ మంత్రి లోకేష్‌ను కలవలేదు.. ఒకవేళ కలిసినా తప్పేంటి?' అని ప్రశ్నించారు. లోకేష్ తనకు మంచి మిత్రుడని, సోదరుడి లాంటివాడని.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. అర్ధరాత్రి కలవాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు.

తెలంగాణ రాజకీయాలు ఎప్పుడూ వేడిగా ఉంటాయి. ముఖ్యంగా అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఈ మధ్య కాలంలో.. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్య జరుగుతున్న రాజకీయ వాదోపవాదాలు ఒక నాటకాన్ని తలపిస్తున్నాయి. తాజాగా.. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఈ పోరును మరింత తీవ్రతరం చేశాయి.

### కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ వ్యాఖ్యలు..

'రేవంత్‌రెడ్డికి ఎప్పటికీ కేసీఆర్ స్థాయి రాదు' అంటూ కేటీఆర్ తన విమర్శలకు పదును పెట్టారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం హయాంలో తెలంగాణను అనేక రంగాల్లో నెం.1గా నిలిపామని గుర్తు చేశారు. తాము తప్పు చేయలేదు కాబట్టే ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నామని కేటీఆర్ పునరుద్ఘాటించారు.

### ఆరోపణలు, సవాళ్లు – కేటీఆర్ మాటల్లో..

"ఆధారాలు లేకుండా డ్రగ్స్, హీరోయిన్స్ అంటూ అనవసర ఆరోపణలు చేస్తున్నారు" అని కేటీఆర్ రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. 'దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం?' అని ప్రశ్నిస్తూ, దమ్ముంటే ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. "ఇంకెంతకాలం ఆరోపణలు చేస్తారు? కాంగ్రెస్ ఇచ్చిన హామీల సంగతేంటి?" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

### లోకేష్‌తో భేటీ, బనకచర్ల వివాదం..

ఏపీ మంత్రి నారా లోకేష్‌తో కేటీఆర్ అర్ధరాత్రి రహస్యంగా కలిశారన్న ఆరోపణలపై ఆయన స్పందించారు. "నేను లోకేష్‌ను కలవలేదు.. కలిసినా తప్పేంటి? లోకేష్‌ను అర్ధరాత్రి కలవాల్సిన అవసరం నాకేంటి?" అని ప్రశ్నించారు. ఈ ఆరోపణలు చంద్రబాబుతో రేవంత్‌రెడ్డి రహస్య ఒప్పందం బయటపడటంతో చేస్తున్న 'డైవర్షన్ పాలిటిక్స్' అని కేటీఆర్ విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలోనూ రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారని కేటీఆర్ ఆరోపించారు. "బనకచర్లపై చర్చించామని ఏపీ మంత్రి నిమ్మల అన్నారు.. కానీ చర్చించలేదని రేవంత్ చెప్పారు. ఇందులో నిజం ఏది?" అంటూ నిలదీశారు.

### అసెంబ్లీ చర్చకు కేటీఆర్ సిద్ధం..

"అసెంబ్లీలో చర్చిద్దామంటున్నారు.. మా మైక్ కట్ చేయకుండా ఉంటే చర్చకు సిద్ధం" అని కేటీఆర్ సవాల్ చేశారు. రేవంత్‌రెడ్డిని "మానసిక హాస్పిటల్‌లో చూపించాలి" అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలదీస్తూనే ఉంటామని, ప్రజల పక్షాన పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

'రేవంత్‌లా నేను దొంగను కాదు, సంచులు మోయలేదు' అంటూ కేటీఆర్ వ్యంగ్య బాణాలు విసిరారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పగించి తెలంగాణకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లను రేవంత్‌రెడ్డి ట్యాప్ చేయిస్తున్నారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్ని నిజాలను బయటపెడతానని కేటీఆర్ ప్రకటించారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.



# ఆలయాల్లో పనిచేసే అర్చకులకు రిలీఫ్..

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయాల్లో పనిచేసే అర్చకుల హాజరు విధానం వ్యవహారం చర్చనీయాంశమైంది. అర్చకులకు ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి చేస్తూ దేవాదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వులను కమిషనర్ నిలిపివేశారు. వాస్తవానికి ఆలయాల్లోని ఉద్యోగుల హాజరు కోసం అమలు చేయాలని నిర్ణయించడం.. దానిని కమిషనర్ రద్దు చేయడం హాట్ టాపిక్ అయ్యింది ఏప్రిల్ 23న(దేవాదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్-2) ఆజాద్ దేవాలయాల్లో అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలతో పాటు రాయలసీమలోని అన్ని ఆలయాల్లో అమలు చేయాలన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కింద పనిచేసే ఉద్యోగులు కూడా పాటించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆలయాల్లో వంశపారంపర్య అర్చకులు మినహా మిగిలిన అర్చకులకు కూడా°ాజరు విధానం అమలు చేయాలన్నారు. అలాగే ఈ నెల 3న రిజిస్టర్ లో సంతకాలను పరిగణనలోకి తీసుకోవద్దని మరో ఉత్తర్వు జారీ చేశారు.

ఈ తాజా ఉత్తర్వులపై అర్చకుల సంఘం నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు.. దేవాదాయ కమిషనర్ రామచంద్రమోహన్‌ను కలిశారు. %ఖీ=ూూ% హాజరు నుంచి అర్చకులను మినహాయించాలని కోరారు.. వెంటనే స్పందించిన కమిషనర్ అర్చకుల్ని మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అర్చకుల హాజరు కోసం రిజిస్టర్‌లో సంతకం చేస్తే సరిపోతుందన్నారు. ఏపీ హైకోర్టు 2017లో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తు చేశారు. దీనిని బట్టి అర్చకులకు రిజిస్టర్‌లో సంతకం ద్వారా హాజరును పరిగణనలోకి తీసుకోవాలన్ని నిబంధనను ప్రస్తావించారు. అయితే కొందరు అర్చకులు మాత్రం హాజరు ఉండాలనే వాదనను వినిపిస్తున్నారట.. అప్పుడు అవకతవకలకు అవకాశం ఉండదంటున్నారట.


దేవాదాయశాఖ పరిధిలో ఉద్యోగులకు %ఖీ=ూూ% హాజరు విధానం అమలు చేయాలని భావించారు.. ఈ విధానాన్ని వారి జీతాలకు అనుసంధానం చేశారు. అయితే ఆలయాల్లో అర్చకులకు మాత్రం ఈ విధానం నుంచి మినహాయింపు ఇచ్చారు. అయితే ఇచ్చారు. అయితే 2017లో అప్పటి కమిషనర్ అర్చకులకు కూడా ఎఫ్ఆర్ఎస్ అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై అర్చక సంఘాలు హైకోర్టును ఆశ్రయించగా.. కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు స్టే విధించింది.

# 'తల్లికి వందనం డబ్బులు మా నాన్నకు ఇవ్వండి..

తూర్పుగోదావరి: జిల్లాలో ఇద్దరు అక్కాచెల్లెళ్లు వింత కోరికతో అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రభుత్వం విడుదల చేసిన 'తల్లికి వందనం' డబ్బులు తమ తల్లికి కాకుండా తండ్రికి ఇవ్వాలని వారు కోరుతున్నారు. కారణం వారి తల్లిదండ్రులు విడిపోయి ఉండటమే. కాలు పనిచేయకపోయినా తమ తండ్రి తమను పోషిస్తున్నాడని, ఆ డబ్బులు ఆయనకు ఉపయోగపడతాయని వారు ఎంపీడీవోను వేడుకున్నారు. మరి ఈ విచిత్ర పరిస్థితికి అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తల్లికి వందనం పథకం డబ్బులు విడుదల చేసింది.. ఒక్కో విద్యార్థికి రూ.13వేల చొప్పున తల్లుల బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేసింది. అయితే తల్లికి వందనం డబ్బులు తల్లుల ఖాతాలకు వేస్తే.. ఈ ఇద్దరమ్మాయిలు మాత్రం తల్లికి వందనం డబ్బుల్ని తన తండ్రికి ఇవ్వాలని కోరుతున్నారు. తమ తండ్రికి ఆ డబ్బుల్ని ఇచ్చేలా చూడాలని ఎంపీడీవోను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన ఈ ఘటన ఆసక్తికరంగా మారింది.

సీతానగరం బొబ్బిల్లంకకు చెందిన చిత్రపు సంధ్యన, సునైనాలు అక్కాచెల్లెళ్లు.. వారిద్దరు ఊరిలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో పది, తొమ్మిది తరగతులు



చదువుతున్నారు. వీరిద్దరు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లారు.. సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఒక ఫిర్యాదును అందజేశారు. తమకు ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం డబ్బులు రూ.26వేలను.. తమ తండ్రికి ఇవ్వాలని ఎంపీడీవోకు అర్జీ అందజేశారు. తమ తల్లికి కాకుండా తండ్రికి తల్లికి వందనం డబ్బులు ఇవ్వమని ఎందుకునే అనుమానం రావొచ్చు. అందుకు కారణాలను కూడా అక్కాచెల్లెళ్లు చెప్పారు.

తమ తండ్రి చిత్రపు అబ్బులు, అలాగే తల్లి కొన్ని కారణాలతో విడిపోయి ఉంటున్నారని అక్కాచెల్లెళ్లు చెబుతున్నారు. అప్పటి నుంచి తాము తండ్రి సంరక్షణలో ఉంటున్నామన్నారు. కాలు పనిచేయకపోయినా సరే తన తండ్రి ఉపాధి పనులు చేసుకుంటూ తమ ఇద్దర్నీ చదివిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అమ్మఒడి, ఈ ప్రభుత్వంలో తల్లికి వందనం డబ్బులు తమ తల్లి ఖాతాలో పడుతున్నాయని గుర్తు చేశారు.. ఆ డబ్బులు తమ తల్లి తీసుకుందంటున్నారు.

తమకు స్కూల్లో ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం, బుక్స్, యూనిఫామ్ వంటి సౌకర్యాలతో చదువుకోగలుగుతున్నామన్నారు అక్కాచెల్లెళ్లు సంధ్యన, సునైనా. తాము ప్రస్తుతం నివాసం ఉంటున్న పూరి పాకలో వర్షం వస్తే నీరు కారిపోయే స్థితిలో ఉంటూ చదువుతున్నామన్నారు.

ఏపీ ప్రభుత్వం ఇచ్చిన తల్లికి వందనం డబ్బులు తమ తండ్రికి ఇస్తే తమ అవసరాలు తీర్చుకుంటామని చెప్పినా తమ తల్లి వినడం లేదన్నారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి.. తల్లి పేరున ఉన్న బ్యాంక్ అకౌంట్ నిలిపివేయాలని కోరారు. తమను కంటికి రెప్పలా చూసుకుంటున్న తమ మంత్రి పేరున తల్లికి పథకం వర్తింపజేయాలని కోరారు. వీరిద్దరు ఎంపీడీవో కార్యాలయంలో మాత్రమే కాదు పీజీఆర్ఎస్, సీతానగరం పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఈ అంశంపై మరో వినతిపత్రం అందజేశారు. మరి ఈ అక్కాచెల్లెళ్ల సమస్యను ప్రభుత్వ అధికారులు ఎలా పరిష్కరిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. తల్లికి వందనం డబ్బుల్ని తల్లికి కాకుండా తండ్రి అకౌంట్‌లో వేయమని కోరవడం చర్చనీయాంశమైంది.

అక్కాచెల్లెలు రిక్వెస్ట్‌పై అధికారులు వెంటనే స్పందించారు. వీరిలో ఒకరు వచ్చే ఏడాది పదో తరగతి, మరొకరు ఇంటర్ ఫస్టియర్‌లోకి వెళతారు.. అప్పుడు ఈ అక్కాచెల్లెలికి అందించే ఆ నగదును తండ్రి చిత్రపు అబ్బులుకు జమచేస్తామని ఎంఈవో తెలిపారు..

అందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో, ప్రత్యేక పరిస్థితుల్లో రాష్ట్ర విద్యాశాఖ లాగిన్‌లో మాత్రమే మార్పులు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే వారిద్దరికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలతో పాటుగా ఇంకా ఏదైనా మార్గాల్లో సాయం చేసే అవకాశం ఉంటే పరిశీలించాలని స్కూల్ హెడ్‌మాస్టర్‌ను ఆదేశించామన్నారు.

# మూడు రోజులు సెలవులు..

తెలంగాణ: తెలంగాణలోని విద్యార్థులకు, తల్లిదండ్రులు కీలక అలర్ట్.. రాష్ట్రంలో పాఠశాలలకు వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. అది కూడా రేపటి నుంచి అనగా జులై 19 శనివారం నుంచే ఈ సెలవులు అమల్లోక రానున్నాయి. జులై 19 నుంచి జులై 21 వరకు 3 రోజులు సెలవులు రాబోతున్నాయి. మరి వరుసగ సెలవులు ఎందుకు రానున్నాయి అంటే..

జులై 19 శనివారం సాధారణంగా చాలా స్కూళ్లకు హాఫ్ డే వర్కింగ్.. అలానే ఫస్ట్ క్లాస్ లోపు పిల్లలకు శనివారం నాడు సెలవు. ఆతర్వాత జులై 20 ఆదివారం అన్ని స్కూళ్లకు సెలవు. ఇక జులై 21 సోమవారం కూడా తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు. ఎందుకంటే బోనాల పండుగ నేపథ్యంలో.. సర్కార్ జులై 21న విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. ప్రస్తుతం తెలంగాణ లో బోనాల ఉత్సవాలు



జరుగుతున్నాయి. గత ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా గుర్తించింది. దీంతో ప్రతి ఏటా బోనాల సందర్భంగా రాష్ట్రంలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నారు. అలానే ఈ ఏడాది జులై 21 సోమవారం నాడు బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించిది. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 2025 సెలవుల జాబితాలో బోనాను సెలవుగా ప్రకటించారు. ఈ లిస్ట్‌లో బోనాలు ఓ ఆప్షనల్ హాలీడే కాకుండా సాధారణ సెలవుగా ప్రకటించారు. అంటే రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు (గవర్నమెంట్ మరియు ప్రైవేట్ పాఠశాలలు) తప్పనిసరిగా మూసివేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో తెలంగాణలోని విద్యాసంస్థలన్నింటికి జులై 21 సోమవారం సెలవు. రేపటి నుంచి అనగా శనివారం నుంచి వరుసగా మూడు రోజులు సెలవులు రావడం విద్యార్థులకు శుభవార్తే కానీ.. వారిని పట్టుకోవడం తల్లిదండ్రులకు పెద్ద పరీక్ష అని చెప్పవచ్చు.

ఇదిలా ఉంటే జులై 23న కూడా తెలంగాణలోని విద్యాసంస్థలకు సెలవు అని వార్తలు వస్తున్నాయి. అందుకు కారణం.. జులై 23 బుధవారం నాడు వామపక్ష విద్యార్థి సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. కారణం.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఉద్యమబాట పట్టాయి. ప్రభుత్వ బడుల్లో, జూనియర్ కాలేజీల్లో శిక్షణా లోపాలు, టీచర్ల కొరత, మౌలిక సదుపాయాల కల్పన వంటి సమస్యల పరిష్కారం కోసం బంద్‌కు పిలుపునిచ్చారు. అలానే ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. దీంతో జులై 23న కూడా విద్యాసంస్థలకు సెలవు ఉండే అవకాశం ఉందంటున్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో జీహెచ్ఎంసీకి అవార్డుల పంట..



హైదరాబాద్: స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో జీహెచ్ఎంసీ సత్తా చాటింది! హైదరాబాద్ 6వ ర్యాంకుతో సత్తా చాటి, తెలంగాణ రాష్ట్రంలోనే స్వచ్ఛమైన నగరంగా నిలిచింది. తొమ్మిదేళ్లలో ఇదే అత్యుత్తమ ర్యాంకు. వ్యర్థాల రహిత నగరంగా సెవెన్ స్టార్ రేటింగ్ సొంతం చేసుకుంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మినిస్టీరియల్ అవార్డును గెలుచుకుంది. అలానే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో గతంలో హైదరాబాధ్ ర్యాంక్ ఎంత.. ఈసారి ఏ నగరం ఫస్ట్ ర్యాంక్ సాధించింది వంటి వివరాలు తెలియాలంటే ఇది చదవాల్సిందే.. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో జీహెచ్ఎంసీ సత్తా చాటింది. గతంతో పోలిస్తే ఈసారి మెరుగైన ర్యాంక్ వచ్చింది. ఇక స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో హైదరాబాద్ , సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులు కూడా అవార్డులు సాధించాయి. న్యూఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ పాల్గొని అవార్డులు అందుకున్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 అవార్డుల్లో హైదరాబాద్ ఆరో ర్యాంక్ సాధించింది. 10 లక్షల జనాభా ఉన్న నగరాల జాబితాలో జాతీయ స్థాయిలో హైదరాబాద్ 6వ ర్యాంక్ పొందింది. తెలంగాణ రాష్ట్రంలోనే స్వచ్ఛమైన నగరంగా నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ప్రారంభించిన తొమ్మిదేళ్లలో.. హైదరాబాద్ ఇంత మెరుగైన ర్యాంకు సాధించడం ఇదే తొలిసారి. అలానే వ్యర్థాల రహిత నగరం కేటగిరీలో కూడా నగరానికి సెవెన్ స్టార్ రేటింగ్ దక్కింది. ఇదే అంశంలో హైదరాబాద్‌కు గత సంవత్సరం 9వ ర్యాంకు, ఫైవ్ స్టార్ రేటింగ్ రాగా.. ఈ సారి మెరుగైన ర్యాంకు, స్టార్ హోదా రేటింగ్ దక్కాయి. జీహెచ్ఎంసీతో పాటుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కూడా అరుదైన ఘనత సాధించింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ మినిస్టీరియల్ అవార్డును సొంతం చేసుకుంది. దేశంలోని 62 కంటోన్మెంట్ బోర్డుల్లో ఈ అవార్డు పొందిన ఏకైక బోర్డు ఇదే. ఈ క్రమంలో బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డుల ప్రదానోత్సవం కోసం కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ గురువారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వమించింది. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఈ అవార్డులు అందజేశారు.

# 34 రైల్వే స్టేషన్లు ఏర్పాటు



తెలంగాణ: ఏ జిల్లాకు అయినా రైల్వే మార్గం ఉందంటే మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. దీంతో రవాణా సౌకర్యం మెరుగు పడటంతో పాటు.. ఆ జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. తెలంగాణలోని హైదరాబాద్ లో మరో ప్రాజెక్ట్ ద్వారా 10 జిల్లాల రూపురేఖలు మారిపోనున్నాయి. ఈ జిల్లాల మీదుగా ఓటర్ రింగ్ రైల్ పరుగులు పెట్టనుంది. అంతే కాకుండా దాదాపు 34 రైల్వే స్టేషన్లు కూడా ఏర్పాటు చేయనున్నారు. మూడు ఎలైన్ మెంట్లతో ప్రతిపాదనలు కూడా పూర్తి చేశారు. సర్వే కూడా తుది దశకు చేరుకుంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్రంలో రవాణా వ్యవస్థను సమూలంగా మార్చగల ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు తుది సర్వే ( ఫైనల్ లొకేషన్ సర్వే ) విజయవం తంగా పూర్తయింది. ఈ ప్రాజెక్టు రవాణా ఆధారిత అభివృద్ధికి ఒక గేమ్ ఛేంజర్‌గా మారనుందని నిపుణులు భావిస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలకు రాకపోకలు సాగించే ఆరు ప్రధాన రైలు మార్గాలతో ఈ రింగ్ రైలు అనుసంధానం కానుంది. దక్షిణ మధ్య రైల్వే మూడు రకాల అలైన్‌మెంట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. వివిధ కోణాల నుంచి పరిశీలించి.. వాటిలో ఒక అలైన్‌మెంట్‌ను త్వరలో ఖరారు చేయనున్నారు.

### నగర ట్రాఫిక్ తగ్గింపు..

ఈ భారీ ప్రాజెక్టుతో హైదరాబాద్ చుట్టూ ఉన్న జిల్లాల నుంచి నగరానికి రాకపోకలు మరింత సులభతరం అవుతాయి. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి కూడా రైలు కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న సుమారు ఎనిమిది నుంచి పది జిల్లాలకు నేరుగా ప్రయోజనం కలుగుతుంది. ఈ మార్గంలో కొత్తగా కనిష్టంగా 26.. గరిష్టంగా 34 రైల్వేస్టేషన్ల నిర్మాణం కూడా చేపట్టనున్నారు.

ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు రాష్ట్రంలోని కీలకమైన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌తో పాటు ముంబై, వరంగల్, గుంటూరు వంటి ఆరు ప్రధాన రైలు కారిడార్లతో అనుసంధానం అవుతుంది. దీని ముఖ్య ఉద్దేశ్యం గూడ్స్ రైళ్లను ప్రధానంగా మళ్లించడం. అనేక రాష్ట్రాల మీదుగా ప్రయాణించే ఈ సరుకు రవాణా రైళ్లు సికింద్రాబాద్ వరకు రాకుండా.. మధ్యలోనే రింగ్ రైలు మార్గం ద్వారా ఇతర రూట్లలోకి మళ్లించడానికి అవకాశం ఉంటుంది. తద్వారా సికింద్రాబాద్, హైదరాబాద్, నాంపల్లి వంటి ప్రధాన స్టేషన్లపై ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది. ఇది అంతర్రాష్ట్ర.. దూరప్రాంత వాహనాలు హైదరాబాద్ నగరంలోకి రాకుండా ఔటర్ రింగ్ రోడ్డు నుంచి వెళ్లిపోతున్న మాదిరే, రైల్వే రవాణాలోనూ అదే ప్రయోజనాన్ని అందిస్తుంది.

### దేశంలోనే మొదటి ప్రాజెక్టు..

ఒక నగరం చుట్టూ ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు చేపట్టనుండటం దేశంలోనే ఇది మొదటిసారి కావడం విశేషం. బెంగళూరు, చెన్నై, ముంబై వంటి ప్రధాన నగరాల్లో ముఖ్యమైన రైల్వేస్టేషన్లపై ఒత్తిడి తగ్గించేందుకు శివార్లలో రైల్వే టెర్మినళ్లను నిర్మించారు కానీ, రింగ్ రైలు ఎక్కడా లేదు. 2023లో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రకటించగా.. అదే ఏడాది సెప్టెంబర్‌లో ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చింది. ఆ సర్వే ప్రక్రియ ఇటీవల పూర్తయింది.

ఔటర్ రింగ్ రైలు అలైన్‌మెంట్లలో ఆప్షన్-1, 3లు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, యాదాద్రి-భువనగిరి, సిద్దిపేట జిల్లాల పరిధిలోకి వస్తున్నాయి. ఆప్షన్-2లో పై ఎనిమిది జిల్లాలతో పాటు జనగామ, కామారెడ్డి జిల్లాలు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని, ఆర్థిక వృద్ధికి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య సమన్వయానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నారు.

# చర్లపల్లి టర్మినల్ నుంచి ప్రత్యేక రైళ్లు



చర్లపల్లి: శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి టెర్మినల్ నుంచి ప్రత్యేక రైళ్లను నడపనుంది. జూలై 25 నుంచి ఆగస్టు 15 వరకు 16 ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయి. ప్రతి ఆదివారం తిరుపతి నుంచి చర్లపల్లికి, సోమవారం చర్లపల్లి నుంచి తిరుపతికి రైళ్లు నడుస్తాయి. వీటితో పాటు ఎర్నాకుళం-పాట్నా మధ్య కూడా ప్రత్యేక రైళ్లు నడుస్తాయని అధికారులు తెలిపారు. ఆ వివరాలు..

తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు నిత్యం వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. ఇక రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రతి రోజు వేల మంది భక్తులు తిరుమల శ్రీవారి దర్శనం కోసం తరలి వెళుంటారు. దీంతో తెలుగు రాష్ట్రాల నుంచి తిరుమల వెళ్లే రైళ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతుంటాయి. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకుని రైల్వే శాఖ పలు ప్రాంతాల నుంచి తిరుమలకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తుంటుంది. తాజాగా తిరుమల వెళ్లే భక్తుల కోసం రైల్వే శాక చర్లపల్లి టర్మినల్ నుంచి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తుంది.

ప్రయాణికుల డిమాండ్ మేరకు దక్షిణ మధ్య రైల్వే.. పలు రాష్ట్రాలలోని వేర్వేరు ప్రాంతాల నుంచి 16 ప్రత్యేక వారాంతపు రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు గురువారం దీనికి సంబంధించి ప్రకటన చేశారు. దీనిలో భాగంగా ఈనెల అనగా జులై 25 నుంచి ఆగస్టు 15 వరకు 16 వారాంతపు రైళ్లను నడపడానికి రైల్వే శాఖ సంసిద్ధమవుతోంది. వీటిల్లో కొన్ని ప్రతి శుక్రవారం అందుబాటులో ఉండనుండగా.. మరి కొన్ని సోమ, ఆది వారాల నాడు అందుబాటులో ఉంటాయి.

తిరుపతి కి నడిపే ప్రత్యేక రైళ్ల విషయానికి వస్తే.. ఆగస్టు 3-24వరకు.. ప్రతి ఆదివారం తిరుపతి - చర్లపల్లి (907481) మధ్య మార్గంలో నాలుగు రైళ్లు అందుబాటులో ఉంటాయి. అలానే ఆగస్టు 4 -25వరకు.. ప్రతి సోమవారం చర్లపల్లి-తిరుపతి (07482) మార్గంలో ప్రత్యేక రైళ్లు నడుస్తాయని రైల్వే అధికారులు తెలిపారు. తిరుపతితో పాటుగా.. ఎర్నాకుళం- పాట్నా(06085) మార్గంలో ప్రతి శుక్ర వారం నాలుగు రైళ్లు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలానే జులై 28నుంచి ఆగస్టు 18 వరకు ప్రతి సోమవారం పాట్నా-ఎర్నాకుళం (06086) మధ్యలో నాలుగు రైళ్లు నడుస్తాయని రైల్వే అధికారులు తెలిపారు.

# ఓఆర్ఆర్ లోపల కల్లు దుకాణాలు క్లోజ్..!



హైదరాబాద్: కల్తీ కల్లు కలకలం రేపింది. కూకట్‌పల్లిలో పది మంది మృతి చెందడంతో రేవంత్ సర్కార్ కఠిన చర్యలకు ఉపక్రమించి ంది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కల్తీ కల్లు దుకాణాలను మూసివేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని 454 కల్లు దుకాణాలను ఎత్తివేయాలని నిర్ణయించినట్లు సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. కల్తీ కల్లు నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ వివరాలు..

కల్తీ కల్లు.. హైదరాబాద్ నగరంలో తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. కల్తీ కల్లు తాగి నగరంలోని కూకట్‌పల్లిలో 10 మంది చనిపోయారు. దీంతో రేవంత్ సర్కార్ కల్తీ కల్లు నివారణకు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కల్తీ కల్లు దుకాణాలను ఎత్తి వేయాలని సర్కార్ భావిస్తోందని సమాచారం. ఈమేరకు ఎక్సైజ్ శాఖ నుంచి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు ఓఆర్ఆర్ లోపల మొత్తం ఎన్ని కల్లు దుకాణాలున్నాయి.. వీటిని బ్యాన్ చేస్తే కల్తీ కల్లు నివారణ అవుతుందా అనే అంశాలపై అధికారులతో చర్చించినట్లుగా సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందంటున్నారు అధికారులు.

కల్తీ కల్లు నివారణ చర్యల్తో భాగంగా రేవంత్ సర్కార్.. హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలతో పాటుగా.. రంగారెడ్డి ఎక్సైజ్ డివిజన్ పరిధిలోని సరూర్‌నగర్, మేడ్చల్, మల్కాజిగిరి, షాద్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెం డెంట్ల పరిధిలోని కల్లు దుకాణాలను క్లోజ్ చేసేందుకు నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో 10 మంది చనిపోవడ ంతో.. ప్రభుత్వం కల్తీ కల్లు నివారణ కోసం కఠిన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది.

గతంలో ఇలానే కల్తీ కల్లు వల్ల ప్రాణాలు పోవడంతో.. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లోని కల్లు దుకాణాలను మూసి వేయించారు. 21 సంవత్సరాల క్రితం అనగా 2004లో ఈ సంఘటన జరిగింది. అయితే 2014 తెలంగాణ ఉమ్మడి ఏపీ నుంచి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత.. మళ్లీ కల్లు దుకాణాలు తెరిచారు. ఓఆర్ఆర్ లోపల టాడీ కోఆపరేటివ్ సొసైటీలు కూడా ఏర్పాటయ్యాయి. ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో మొత్తం 390 సంఘాల కింద 454 కల్లు దుకాణాలు ఉన్నాయని తాజాగా ఎక్సైజ్ శాఖ.. రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో వెల్లడించింది. వీటిని పరిశీలించిన తర్వాత.. ఓఆర్ఆర్ లోపల ఉన్న కల్లు దుకాణాలు మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అలానే వీటితో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ మినహా మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్, సరూర్ నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ల పరిధిలో ఉన్న టీఎఫ్‌టీ (టీ ఫర్ ట్రేడ్) లైసెన్స్‌లు కూడా రద్దు అయ్యేందుకు అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలోని కల్లు దుకాణాలను కూడా మూసి వేస్తారని సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలవడే అవకాశం ఉందంటున్నారు అధికారులు.

# వారికి కూడా ఆరోగ్యశ్రీ కార్డులు..

తెలంగాణ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. పేదలకు కూడా కార్పొరేట్ వైద్యం అందాలి అనే ఉద్దేశంతో ప్రారంభించిన గొప్ప కార్యక్రమం ఆరోగ్యశ్రీ. ఉమ్మడి రాష్ట్రం రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత కూడా ఈ పథకం అమల్లో ఉందంటే ప్రజల్లో దీనికి ఎంత మంచి ఆదరణ ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని రెండు ప్రభుత్వాలు కూడా పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. కొత్తగా రేషన్ కార్డులకు అప్లై చేసుకునే వారిలో చాలా మంది ఆరోగ్యశ్రీ కోసమే రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే తాజాగా రేవంత్ సర్కార్ శుభవార్త చెప్పింది. వారికి కూడా ఆరోగ్యశ్రీ కార్డులు ఇవ్వడానికి ముందుకు వచ్చింది.

అనాథ పిల్లలకు రేవంత్ సర్కార్ శుభవార్త చెప్పింది. వారికి కూడా ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేసింది. తాజాగా మంచిర్యాల జిల్లాలో పలువురు అనాథ చిన్నారులుకు ఆరోగ్యశ్రీకార్డులు అందజేశారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చిన్నారులకు ఆరోగ్యశ్రీ కార్డులు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. అనాథ పిల్లల రక్షణ, ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.అందుకే వారికి ఆరోగ్యశ్రీ కార్డులు జారీ చేశామని తెలిపారు.

కలెక్టర్ మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో, వైద్యశాఖ సహకారంతో మంచిర్యాల జిల్లాలోని 6 సంరక్షణ కేంద్రాల్లో ఉన్న 85 మంది అనాథ చిన్నారులకు ఆరోగ్యశ్రీ కార్డులు అందించామని తెలిపారు. అలానే జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాల్లో ఉంటున్న ప్రతి అనాథ చిన్నారికి ఉచితంగా ఆరోగ్య సేవలు అందిస్తామని వెల్లడించారు. ప్రభుత్వం మంజూరు




చేసిన ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఇకపై అనాథ చిన్నారులు సైతం కార్పొరేట్ ఆస్పత్రుల్లో కూడా రూ.10 లక్షల వరకు ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. అనాథలకు ఆరోగ్యశ్రీ కార్డులు జారీ చేసిన ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు ప్రశంసిస్తున్నారు.

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆసరా పథకం కింద ఆరోగ్య శ్రీ పరిమితిని పెంచిన సంగతి తెలిసిందే. అలానే రేషన్ కార్డులతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికి డిజిల్ హెల్త్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించుకుంది. వీటి రూపకల్పనకు సంబంధించి అధికారులకు గతంలోనే ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్‌కార్డులను అందజేయడంతో పాటు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయించాలని రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. త్వరలోనే వీటిని మంజూరు చేస్తారని అంటున్నారు.

# చనిపోయినా వదల్లేదు కదా..!

తెలంగాణ: సంతానం లేని దంపతులు మరణించాక, వారి రూ.100 కోట్ల ఆస్తిని కాజేయడానికి బంధువులు నకిలీ పత్రాలు సృష్టించారు. మోహన్‌రెడ్డి, సురేఖ దంపతులు ప్రతాప్‌రెడ్డిని దత్తత తీసుకున్నట్లు వీలునామా సృష్టించి, భూమిని తమ పేరు మీదకు మార్చుకున్నారు. రామేశ్వర్‌రెడ్డి ఫిర్యాదుతో ఇది వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఫోరెన్సిక్ ల్యాబ్‌లో వీలునామా నకిలీదని తేల్చారు. మోహన్‌రెడ్డి, సురేఖను అరెస్టు చేశారు, మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు. బతికున్న మనుషులను మోసం చేయడం.. ఆస్తులు కాజేయడం సర్వ సాధారణం అయ్యింది. కానీ కొందరు కేటుగాళ్లు మరో అడుకు ముందుకు వేసి చనిపోయిన వారిని కూడా వదలడం లేదు. మరణించిన వారి సంతకాలు ఫోర్జరీ చేసి.. ఆస్తులు కాజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా ఓ కిలాడీ జంట ఇదే మార్గాన్ని ఎంచుకుంది. సంతానం లేని దంపతులకు కోట్ల రూపాయల విలువైన ఆస్తులున్నాయి. వారు మరణించినట్లు తెలుసుకున్న బంధువులు.. నకిలీ పత్రాలతో రూ.100 కోట్ల విలువైన భూమిని కొట్టేసేందుకు కంత్రీ ప్లాన్ వేశారు. చివరకు వీరి గుట్టు రట్టయ్యింది. ఆ వివరాలు..

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండ్రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం పామెన గ్రామానికి చెందిన పట్లోళ్ల ప్రతాప్‌రెడ్డి భూస్వామి. ఇతనికి సుమారు 100 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అయితే ప్రతాప్‌రెడ్డికి సంతానం లేదు. ఇదిలా ఉంటే.. పదేళ్ల క్రితం అనగా 2015లో ప్రతాప్ రెడ్డి భార్య అనసూయ మృతి చెందింది. ఆ తర్వాత మూడేళ్లకే అనగా.. 2018 అక్టోబరు 9న ప్రతాప్‌రెడ్డి కూడా చనిపోయారు. దంపతులిద్దరూ చనిపోవడంతో వారి పేరు మీద ఉన్న 100 ఎకరాల భూమికి వారసులు లేకుండా పోయింది. దీంతో ప్రతాప్ రెడ్డి బంధువులు ఎలాగైనా సరే ఆ భూమిని కాజేయాలనుకున్నారు.

ఈక్రమంలో రంగారెడ్డి, ఫిరోజ్‌గూడ, వికారాబాద్, యాదాద్రి జిల్లా ప్రాంతాల్లో ఉంటున్న ప్రతాప్‌రెడ్డి దూరపు బంధువులంతా కలిసి ఆస్తి కాజేయడానికి పథకం వేశారు. వీరిలో.. ప్రస్తుతం పోలీసులు అదుపులో ఉన్న మోహన్‌రెడ్డి, సురేఖ దంపతులు ప్రతాప్‌రెడ్డికి అతడి తల్లి తరపు బంధువులు. ప్రతాప్‌రెడ్డి చనిపోయాక ఈ దంపతులు తెర మీదకు వచ్చారు. ప్రతాప్‌రెడ్డి తనను దత్తత తీసుకున్నారని చెప్పడమేకాక.. ఆధార్, రేషన్ కార్డులు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ సృష్టించారు.

అంతేకాక ప్రతాప్‌రెడ్డి చనిపోవడానికి ఒక ఏడాది ముందే వీలునామా రాశాడని నిందితులు నమ్మబలికారు. 2017, డిసెంబరు 3న ఆయన ఒక వీలునామా రాశారని, దాని ప్రకారం మరణాంతరం భూములు, ఆస్తులన్నీ తనకే చెందుతాయని ఇందుకు రామకృష్ణారెడ్డి, ఇందిరాదేవి అనే మరో ఇద్దరు బంధువులు సాక్ష్యమని నకిలీ పత్రం సృష్టించారు. అలా బంధువులంతా ఒకే మాట మీద ఉండి.. రెవెన్యూ అధికారులను మోసం చేసి.. 50కిపైగా ఎకరాలను మోహన్‌రెడ్డి, సురేఖ పేరు మీదికి.. మిగిలిన భూమిని ఇతర నిందితుల పేర్ల మీదకు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు.

అలానే ప్రతాప్‌రెడ్డి బ్యాంకు ఖాతాలో ఉన్న రూ.19 లక్షలు విత్‌డ్రా చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రతాప్‌రెడ్డి తండ్రి తరపు బంధువు పట్లోళ్ల రామేశ్వర్‌రెడ్డి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రతాప్‌రెడ్డి ఎవరిని దత్తత తీసుకోలేదని.. అలానే ఎలాంటి వీలునామా రాయలేదని ఆయన కోర్టుకు తెలిపారు. అతడి ఆరోపణలు పరిశీలించిన కోర్టు.. కేసు నమోదు చేసి వీలునామా అసలైందో కాదో తేల్చాలని పోలీసులను ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు రెండేళ్ల క్రితం అనగా 2023 సెప్టెంబరు 7న మోహన్‌రెడ్డి, సురేఖల మీద చేవెళ్ల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు మోహన్‌రెడ్డి సమర్పించిన వీలునామా అసలైందో.. నకిలీదో గుర్తించడం కోసం పోలీసులు దాన్ని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అది నకిలీదని తేలింది. అలానే ప్రతాప్‌రెడ్డి ఇతర డాక్యుమెంట్లలో చేసిన సంతకంతో వీలునామాలో ఉన్న సైన్‌ని పోల్చగా.. ఫోర్జరీ చేసినట్లు బయటపడింది.

అలానే రేషన్ కార్డులో కూడా తప్పుడు వివరాలు పొందుపరిచినట్లు తెలిసింది. దీంతో పోలీసులు రెండ్రోజుల క్రితం మోహన్‌రెడ్డి, ఆయన భార్య సురేఖను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. మిగిలిన నిందితులు పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# ప్రమోషన్లు వేరే లెవల్..

పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' జులై 24న విడుదల కానుంది. మేకర్స్ ఓ వైపు ప్రమోషన్ల జోరు పెంచగా.. మరోవైపు సోషల్ మీడియాలో ఫేక్ ప్రచార చిత్రాలపై వివాదం రేగింది. బుర్జ్ ఖలీఫా, విమానాలు, బస్సులు, పాల ప్యాకెట్లపై హరిహర వీరమల్లు ఫోటోలు ముద్రించినట్లుగా ఫేక్ పోస్టర్లు క్రియేట్ చేసి వైరల్ చేస్తున్నారు. ఇదంతా పవన్ కళ్యాణ్ ఫ్యాన్సే చేస్తున్నారని కొందరు అంటుండగా.. తమకంత ఖర్మ పట్టలేదని వారు కౌంటర్ ఇస్తున్నారు.

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రెండేళ్ల తర్వాత థియేటర్లలో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమయ్యారు. 2023లో 'బ్రో' తర్వాత ఆయన్నుంచి వస్తున్న ' హరిహర వీరమల్లు 'పై భారీ అంచనాలున్నాయి. సుమారు ఐదేళ్లుగా సెట్స్ మీదున్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈ నెల 24న రిలీజ్‌కి సిద్ధమవుతోంది. పవన్ కళ్యాణ్ కెరీర్లోనే తొలి పాన్ ఇండియా సినిమా కావడం, పవన్ ఇందులో చారిత్రక యోధుడిగా కనిపించనుండటంతో 'హరిహర వీరమల్లు'పై భారీ అంచనాలున్నాయి. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఏఎం రత్నం భారీ బడ్జెట్‌తో నిర్మించారు. బాబీ




డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఆస్కార్ విజేత ఎం. ఎం. కీరవాణి సంగీతం అందించారు.

రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో 'హరిహర వీరమల్లు' ప్రమోషన్లు జోరందుకున్నాయి. ప్రొడ్యూసర్ ఏఎం రత్నం, హీరోయిన్ నిధి అగర్వాల్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ సినిమాపై హైప్ పెంచేస్తున్నారు. కెరీర్లో వంద సినిమాలు చేసినా.. పవన్ కళ్యాణ్‌తో ఒక్క సినిమా చేసినా సమానమేనని నిధి అగర్వాల్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇక 21వ తేదీన హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఏపీ, తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రులు కందుల దుర్గేష్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ కూడా హాజరుకానున్నట్లు తెలుస్తోంది.

అసలు విషయానికొస్తే సోషల్‌మీడియాలో 'హరిహర వీరమల్లు'కి సంబంధించి ప్రచార చిత్రాలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎయిరిండియా, ఇండిగో విమానాల మీద, బస్సుల మీద, దుబాయిలోని బుర్జ్ ఖలీఫా మీద, విజయ పాల ప్యాకెట్ల మీద... ఇలా ఎక్కడ చూసినా 'హరిహర వీరమల్లు' ప్రచార చిత్రాలే కనిపిస్తున్నాయి.
సోషల్‌మీడియాలో ఈ ఫోటోలను చూసిన నెటిజన్లు ప్రమోషన్ల కోసం ఇంత ఖర్చు పెడుతున్నారా? అని ఆశ్చర్యపోతున్నారు. అయితే పరిశీలనగా చూస్తే ఆ ఫోటోలు ఒరిజినల్‌లా కనిపించడం లేదు. మార్ఫింగ్ చేసి పోస్ట్ చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇదంతా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పనేనని కొందరు విమర్శలు చేస్తున్నారు. ఇలాంటి ఫేక్ బతుకు ఎందుకంటూ మండిపడుతున్నారు.

అయితే పీకే ఫ్యాన్స్ మాత్రం తమకు అలాంటి బుద్ధులు లేవని.. పవన్ కళ్యాణ్ మీద కోపంతో కొందరు కావాలని మార్ఫింగ్ చేసి పోస్టులు చేస్తున్నారని అంటున్నారు.

ఓ వైపు 'హరిహర వీరమల్లు' ప్రచారం చిత్రాలపై ఇలాంటి రాద్ధాంతం జరుగుతుండగా అసలు సినిమాపై బజ్ క్రియేట్ కావడం లేదని అంటున్నారు. సినిమా రిలీజ్‌కి ఇంకా వారం రోజులే టైమ్ ఉందని, పవన్ కళ్యాణ్ సినిమా వస్తోందన్న ఊపే ఎవరిలనూ కనిపించడం లేదంటున్నారు. ఈ ఏడు రోజుల్లో ప్రమోషన్ల జోరు పెంచకపోతే ఎఫెక్ట్ గట్టిగా పడటం ఖాయమని హెచ్చరిస్తున్నారు.





# స్టోరీ లైన్ చెప్పేసిన డైరెక్టర్ వశిష్ట

మెగా ఫ్యాన్స్ ఎప్పటినుంచో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం ' విశ్వంభర '. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ డైరెక్షన్లో తెరకెక్కుతోన్న సోషియో ఫాంటసీ సినిమా ఇది. ఇందులో త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఎప్పుడో రిలీజ్ కావాల్సిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల ఆలస్యం వల్ల వాయిదా పడుతూ వస్తోంది. తెలుగు తెరపై మునుపెన్నడూ చూడని లోకాలని ఇందులో పరిచయం చేయనుండటంతో గ్రాఫిక్స్ వర్క్‌కి చాలా ప్రాధాన్యత ఉంది. ఇటీవల డైరెక్టర్ వశిష్ఠ.. ఈ సినిమా విశేషాలను షేర్ చేసుకుంటూ అంచనాలను పెంచేస్తున్నాడు. తాజాగా స్టోరీ లైన్ చెప్పేయడంతో మెగా ఫ్యాన్స్ ఊగిపోతున్నారు. మెగాస్టార్ నుంచి ఇది కదా మేం కోరుకుంటోంది అంటూ వశిష్ఠ కామెంట్స్‌ని తెగ వైరల్ చేస్తున్నారు.

తల లోకం, వితల లోకం, సుతల లోకం(మహాబలి చక్రవర్తి నివసించే స్థలం), తలాతల లోకం, మహాతల లోకం, రసాతల లోకం, పాతాళ లోకం (నాగులు నివసించే లోకం) లను అధో లోకాలు అంటారు. అయితే 'విశ్వంభర' అనేది 14 లోకాలకు పైనున్న మరో లోకమట. ఆ లోకానికి చెందిన కథానాయిక (త్రిష)ని దక్కించుకునేందుకు హీరో ఎలాంటి సాహసాలు చేశాడు, 'విశ్వంభర' లోకానికి వెళ్లి ఆమెని ఎలా తీసుకొచ్చాడు? అన్నదే కథాంశమట. వశిష్ఠ చెప్పిన స్టోరీ లైన్ విని మెగా ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు. ఈ కథ 'జగదేక వీరుడు అతిలోక సుందరి'కి మించి ఉందని.. చిరంజీవి ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్ పడటం ఖాయమని డిసైడ్ అయిపోతున్నారు.'విశ్వంభర' సినిమా ఇప్పటికే చాలాసార్లు వాయిదా పడటంతో మెగా ఫ్యాన్స్ డైరెక్టర్ వశిష్ఠపై కోపంగా ఉన్నారు. అయితే ఇటీవల ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'విజువల్ ఎఫెక్ట్స్ వల్లే సినిమా ఆలస్యం అవుతోందని క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రంలో దాదాపు 4676 వీఎఫ్ఎక్స్ షాట్‌లు ఉన్నాయని, ఇండియన్ సినిమాల్లో ఇంత భారీ స్థాయిలో వీఎఫ్ఎక్స్ వర్క్ జరగడం ఇదే మొదటిసారని తెలిపారు. ప్రపంచస్థాయి కంపెనీలు ఇందుకోసం పనిచేస్తున్నాయని, ప్రేక్షకులకు ఓ అద్భుతమైన అనుభూతిని అందించేందుకు తామందరం ఎంతో కష్టపడుతున్నామని తెలిపారు. 'విశ్వంభర' కోసం 13 విభిన్నమైన సెట్లు వేశాయని, ప్రతి సెట్‌కి కథలో చాలా ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు.



# డిసెంబర్‌లోనూ కష్టమేనా?

ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమా డిసెంబర్‌లో విడుదల కష్టమేనని తెలుస్తోంది. ఐటెమ్ సాంగ్ మినహా షూటింగ్ పూర్తయినప్పటికీ, భారీగా వీఎఫ్ఎక్స్ ఉన్న సినిమా కావడంతో గ్రాఫిక్స్ వర్క్ ఆలస్యమవుతోంది. క్వాలిటీ విషయంలో రాజీపడబోమని మేకర్స్ చెబుతున్నారు. డిసెంబర్ విడుదల సాధ్యం కాకపోతే సంక్రాంతి రిలీజ్‌కు యోచిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే చిరంజీవి, ఎన్టీఆర్ సినిమాలు సంక్రాంతి బరిలో ఉండడంతో పోటీ తీవ్రమవుతుందనే టాక్.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మారుతి కాంబినేషన్లో తెరకెక్కుతోన్న చిత్రం ' ది రాజా సాబ్ '. 'పీపుల్ మీడియా ఫ్యాక్టరీ' సంస్థపై నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హారర్ రొమాంటిక్ జోనర్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇటీవల రిలీజైన టీజర్‌కి మంచి స్పందన రావడంతో ఈ సినిమా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. అన్నీ సక్రమంగా జరిగితే మొన్న ఏప్రిల్ నెలలో ఈ మూవీ విడుదలయ్యేది. కానీ షూటింగ్ పూర్తికాకపోవడంతో పాటు వీఎఫ్ఎక్స్ విషయంలో యూనిట్ అసంతృప్తిగా ఉండటంతో వెనక్కి వెళ్లిపోయింది. చివరికి ఈ ఏడాది డిసెంబర్ ఐదో తేదీన ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ గత నెలలో అధికారికంగా ప్రకటించారు. గతేడాది అదే రోజు 'పుష్ప 2' రిలీజై బ్లాక్‌బస్టర్ కావడంతో ప్రభాస్‌కి కూడా ఆ సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందని ఫ్యాన్స్ ఖుషీ అయిపోయారు.

అయితే తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం... 'ది రాజా సాబ్' డిసెంబర్‌లో రావడం కూడా కష్టమేనట. ఐటెమ్ సాంగ్ మినహా షూటింగ్ అంతా పూర్తయిందని యూనిట్ చెబుతోంది. ఐటెమ్ సాంగ్‌లో ప్రభాస్‌కి జోడీగా అనేక మంది హీరోయిన్లు పేర్లు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ కరీనా కపూర్, మిల్కీ బ్యూటీ తమన్నా తదితర పేర్లు వినిపించినా దీనిపై యూనిట్ క్లారిటీ ఇవ్వడం లేదు. హారర్ జోన్ మూవీ కావడంతో ఇందులో వీఎఫ్ఎక్స్‌కి చాలా ప్రాధాన్యత ఉంటుంది. అందువల్ల ఆ విషయంలో ఎలాంటి కాంప్రమైజ్ కాకూడదని మేకర్స్ పట్టుదలగా ఉన్నారు. అందువల్ల కాస్త ఆలస్యమైనా క్వాలిటీ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని చెబుతున్నారు. అందువల్లే ఈ మూవీ కాస్త వెనక్కి వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయని అంటున్నారు. ఒకవేళ డిసెంబర్‌లో రిలీజ్ కష్టమైతే సంక్రాంతిపై కర్చీఫ్ వేయనున్నారట.

తెలుగు సినీ ఇండస్ట్రీలో సంక్రాంతికి ఉండే క్రేజే వేరు. తెలుగు వారికి అతిపెద్ద పండగైన సంక్రాంతిని సినిమాల పండగ అని కూడా పిలుస్తారు. అందుకే సంక్రాంతికి సినిమా రిలీజ్ చేసేందుకు హీరోలతో పాటు దర్శక నిర్మాతలు ఉవ్విళ్లూరుతుంటారు. వచ్చే సంక్రాంతికి ఇప్పటికే చిరంజీవి-అనిల్ రావిపూడి మూవీ కర్చీఫ్ వేసుకుని కూర్చుంది. ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ సినిమా కూడా ఆ టైమ్‌కే రానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇంకా కొన్ని సినిమాలు కూడా సంక్రాంతిపై కన్నేశాయి. ఈ నేపథ్యంలో 'ది రాజా సాబ్' కూడా అప్పుడే వస్తే పోటీ మరింత తీవ్రం కానుంది. దీనిపై 'ది రాజా సాబ్' నిర్మాతలు క్లారిటీ ఇవ్వాలని ఫ్యాన్స్ కోరుతున్నారు.



# 700 మంది స్టంట్ మాస్టర్లకు ఇన్స్యూరెన్స్

సినిమాల్లో స్టంట్ల వెనుక ఉండే అసలైన హీరోలైన ఫైట్ మాస్టర్ల కోసం బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 650-700 మంది స్టంట్ మాస్టర్లకు వ్యక్తిగత ఇన్స్యూరెన్స్ సదుపాయం కల్పించారు. ఆరోగ్య సమస్యలకు రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తూ మరణం సంభవించినా రూ.20-25 లక్షల భద్రత కల్పించేలా పాలసీలు తీసుకున్నారు. కోలీవుడ్‌లో స్టంట్ ప్రమాదంలో రాజ్ అనే ఫైటర్ మృతి చెందిన ఘటన ఈ నిర్ణయానికి కారణమైంది.

సినిమాల్లో ఫైటింగ్ సీన్లు ఇష్టపడని వారు ఎవరూ ఉండకపోవచ్చు. ఆ సీన్స్‌లో హీరోలు విలన్ గ్యాంగులను చితక్కొడుతుంటే ఫ్యాన్స్ ఈలలు కేకలతో థియేటర్లలో సందడి చేస్తుంటారు. అలాగే ఛేజింగ్ సీన్లు, జంపింగ్ సీన్లు చూస్తూ తమ హీరోలకు ఎవరూ సాటిరారంటూ కాలర్ ఎగరేస్తుంటారు. అయితే నిజంగా ఈ ప్రశంసలన్నీ దక్కాల్సింది హీరోలకు కాదు తెరవెనుక ఉండి ఇదంతా చేసే ఫైట్ ఆర్టిస్టులకి. ఎంతో రిస్క్‌తో కూడుకున్న ప్రొఫెషన్ అయినా కూడా వారు ప్రాణాలను సైతం లెక్కచేయక ఈ రిస్కీ ఫైట్లు చేస్తుంటారు. ఇటీవల కోలీవుడ్ లో కారు బోల్తా కొట్టే స్టంట్‌లో రాజ్ అనే స్టంట్ మాస్టర్ ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటన అందరినీ కలిచివేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన ఫైట్ మాస్టర్ జీవితాలను కళ్లకు కట్టింది. దీనిపై కోలీవుడ్ హీరో విశాల్ వెంటనే స్పందించి బాధితుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

తన కెరీర్‌లో ఎన్నో ప్రమాదకరమైన స్టంట్లు స్వయంగా చేసి చూపించిన అక్షయ్‌కుమార్ కోలీవుడ్‌లో జరిగిన దుర్ఘటనతో చలించిపోయారు. ఈ విషయం తెలిసిన వెంటనే తన టీమ్‌ని అప్రమత్తం చేసి 650 నుంచి 700 మంది స్టంట్ మాస్టర్స్‌కు హెల్త్ అండ్ యాక్సిడెంట్ ఇన్స్యూరెన్స్ అందించారు. అక్షయ్ చేసిన ఈ మంచి పనిపై సినీ పరిశ్రమ వర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నారు. కోట్ల రూపాయల్లో రెమ్యునరేషన్ తీసుకునే హీరోలు కింది స్థాయి వాళ్ల గురించి ఆలోచించి ఇలాంటి మంచి పనులు చేయాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.

హీరో ఆర్య , ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ దర్శకత్వంలో నీలం ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న 'వెట్టువం' చిత్ర షూటింగ్‌లో భాగంగా కారు బోల్తా కొట్టే స్టంట్‌లో పాల్గొంటూ స్టంట్ మాస్టర్ మోహన్‌రాజ్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన కు సంబంధించిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐ టెక్నాలజీ వచ్చిన తర్వాత కూడా ఇలాంటి రిస్కీ షాట్స్ ఎందుకు చేయిస్తున్నారని నిలదీశారు. ఈ ఘటనపై కీజాయూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# నిర్మాణ సంస్థపై జయం రవి పిటిషన్

తన కాల్‌షీట్లు వృథా అయినందుకు రూ.9 కోట్లు నష్టపరిహారం ఇవ్వాలంటూ కోర్టును ఆశ్రయించారు నటుడు జయం రవి. కోవైకి చెందిన బాబీ టచ్ గోల్డ్ యూనివర్స్ అనే సంస్థతో రెండు సినిమాల కోసం అగ్రిమెంట్ చేసుకున్న రవి, షూటింగ్ లేట్ కావడంతో అదనపు డేట్స్ ఇచ్చారు. దాని కోసం ఎక్కువ రెమ్యునరేషన్ అడగగా వారు అంగీకరించలేదు. 80 రోజుల కాల్‌షీట్లు వృథా కావడంతో ఇతర సినిమాల్లో నటించే అవకాశం కోల్పోయానని, ఆర్థికంగా నష్టపోయానని రవి హైకోర్టులో పిటిషన్ వేశారు.
నిర్మాణ సంస్థ తనకు నష్టపరిహారంగా రూ.9 కోట్లు చెల్లించేలా ఆదేశించాలని కోరారు.



తమిళ నటుడు జయం రవి మరోసారి వార్తల్లోకెక్కారు. తన భార్య ఆర్తితో విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడం, ఆర్తి, ఆమె తల్లి ఆయనపై సంచలన ఆరోపణలు చేయడంతో కొన్నాళ్లుగా ఈ వ్యవహారం మీడియా సర్కిళ్లల్లో హాట్‌టాపిక్‌గా మారింది. గాయని కెనీషాతో రవి స్నేహపూర్వంగా ఉంటున్నారని, ఆమెతో రిలేషన్ వల్లే భార్యకు విడాకులు ఇస్తున్నారన్న ప్రచారమూ జరిగింది. విడాకులు కోరుతున్న తన భర్త జయం రవి నుంచి నెలకు రూ.40 లక్షల భరణం ఇప్పించాలని కోరుతూ ఆర్తి పిటిషన్ దాఖలు చేయడం సంచలనంగా మారింది. ఈ వివాదాన్ని పక్కన పెడితే తాజాగా జయం రవి ఓ నిర్మాణ సంస్థపై మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఒప్పందం ప్రకారం నిర్ణీత సమయంలో షూటింగ్ పూర్తి చేయకుండా తన డేట్స్ వృథా చేసినందుకు రూ.9కోట్ల పరిహారం చెల్లించేలా నిర్మాణ సంస్థని ఆదేశించాలని పిటిషన్లో పేర్కొన్నారు. దీంతో ఈ వివాదం కోలీవుడ్‌లో చర్చకు దారితీసింది.

రవి పిటిషన్లో పేర్కొన్న వివరాల ప్రకారం.. కోవైకి చెందిన బాబీ టచ్ గోల్డ్ యూనివర్స్ అనే సంస్థ తనతో రెండు సినిమాలు నిర్మించేందుకు అగ్రిమెంట్ చేసుకుంది. అయితే అగ్రిమెంట్‌లో పేర్కొన్నట్లుగా షూటింగ్ సకాలంలో పూర్తికాలేదు. దీంతో ఆయన మరికొన్ని డేట్స్ ఇవ్వాల్సి వచ్చింది. దీంతో ఆయన నటించాల్సిన వేరే సినిమాలు డిస్టర్బ్ అయ్యాయి. అదనపు డేట్స్ ఇచ్చినందుకు ఎక్కువ రెమ్యునరేషన్ అడగ్గా వాళ్లు ఇవ్వలేమని చెప్పేశారు. దీంతో జయం రవి తన లీగల్ టీమ్‌తో హైకోర్టును ఆశ్రయించారు. అగ్రిమెంట్ ప్రకారం సినిమాలను సకాలంలో పూర్తి చేయకపోవడంతో తనకు 80 రోజుల కాల్‌షీట్స్ వృథా అయ్యాయని, అందువల్ల మరో సినిమా షూటింగులో పాల్గొనలేకపోయానని తెలిపారు. ఈ పరిస్థితి వల్ల తనకు మరికొన్ని సినిమాలు కూడా మిస్ అయ్యాయని, అందువల్ల తాను ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నానని తెలిపారు. అందువల్ల ఆ నిర్మాణ సంస్థ నుంచి తనకు రూ.9 కోట్లు చెల్లించేలా ఆదేశాలివ్వాలంటూ జయం రవి కోర్టును కోరారు. అయితే ఈ వివాదంలో నిర్మాణ సంస్థ వాదన మరోలా ఉంది. తమ మధ్య ఒప్పందాన్ని జయం రవి ఉల్లంఘించి మరో సినిమాలో నటించారని, అందువల్ల ఈ పిటిషన్ విచారణకు అనర్హమైనదని సీనియర్ న్యాయవాది పీఎస్ రామన్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి ఈ కేసును ఈ నెల 23కి వాయిదా వేశారు.

# రామ్ రాసిన సాంగ్ విన్నారా!

రామ్ పోతినేని హీరోగా పి. మహేశ్‌బాబు దర్శకత్వంలో 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రం తెరకెక్కుతోంది. భాగ్యశ్రీ హీరోయిన్ గా, ఉపేంద్ర కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా ద్వారా రామ్ రచయితగా పరిచయం అవుతున్నారు. ఇటీవల 'నువ్వుంటే చాలే' అనే మొదటి పాటను విడుదల చేశారు, దీనికి రామ్ సాహిత్యం అందించారు. అనిరుధ్ ఆలపించిన ఈ పాట సంగీత ప్రియులను ఆకట్టుకుంటోంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

టాలీవుడ్ హీరో రామ్ పోతినేని నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. పి. మహేశ్‌బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్నారు. కన్నడ నటుడు ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన లీడ్ కాస్ట్ క్యారక్టర్ పోస్టర్లు ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ అయ్యాయి. తాజాగా 'నువ్వుంటే చాలే' అనే ఫస్ట్ సింగిల్ ను లాంచ్ చేసారు. 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమాతో రామ్ తనలోని రైటర్‌ని పరిచయం చేశారు. 'నువ్వుంటే చాలే' పాటకు స్వయంగా సాహిత్యం అందించారు. వివేక్ మెర్విన్ ట్యూన్ కంపోజ్ చేయగా.. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ ఈ పాట పాడారు. "ఒక చూపుతో నాలోన పుట్టిందే.. ఏదో వింతగా గుండెలో చేరిందే.. నువ్వెవ్వరో నాలో అని అడిగానే.. తానేగా ప్రేమనే తెలిపిందే" అంటూ సాగిన ఈ ప్రేమ గీతం సంగీత ప్రియులను ఆకరిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,